# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 12 | డిసెంబర్ | 2024 | పేజీలు : 19




## మండలంలో పులి తిరుగుతుంది
# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వెంకటాపురు నూగూరు డిసెంబర్ 11 సూర్య మేజర్ న్యూస్ : వెంకటాపురం మండల పరిధి లో బోధపురం,ఆలుబాక,పెంకవాకు తిప్పా పు రం ,సీతారాంపురం మరియు రామచం ద్రపురం గ్రామ శివారులో పెద్దపులి సంచరించి నట్లుగా అటవీ అధికారులు ధ్రువీకించడం జరిగింది . గ్రామస్తులందరూ వ్యవసాయ పనుల నిమిత్తం, పశువుల మేతకు లేదా ఇతర పనుల నిమిత్తం ఒంటరిగా వెళ్లకూడదు. ఎక్కడైనా పెద్దపులి సంచరించినట్లు తెలిసిన లేదా ఏదైనా సమాచారం వచ్చిన వెంటనే ఫారెస్ట్ అధికారుల కు కానీ లేదా పోలీసు అధికారులకు కానీ సమా చారం అందజేయాలని పెద్దపులిని పట్టుకోవాలని లేదా విష ప్రయోగం చేసి చంపాలని ప్రయత్నిస్తే వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద నేరస్తులు అవుతారు. కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కే తిరుపతిరావు గ్రామస్తులకు తెలియజేయడం జరిగింది.

## నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన చేసి
# ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

విద్యతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారు

స్వచ్ఛంద సంస్థల సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

అన్ని దానాలలో కన్నా విద్య దానం గొప్పది: మంత్రి దనసరి సీతక్క



3 లో



## వరంగల్ నగర అభివృద్ధి పై
# ప్రత్యేక దృష్టి

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ , డిసెంబర్ 11, వరంగల్ నగర అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రెవెన్యూ, హౌసింగ్ , సమా చార పౌర సంబంధాల శాఖ , వరంగల్ జిల్లా ఇన్ చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం వరంగల్ నగర అభివృద్ధి పై సచివాల యంలోని తన కార్యాలయంలో మిగతా 2లో..


ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రతి ప్రాజెక్టు కు సంబంధించిన డిపిఆర్‌లను తయారు చేయండి

ప్రభుత్వం నిర్ణేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

---

## భూములు లాక్కున్నారు...
# నష్టపరిహారం ఇవ్వలేదు



7 లో

గత ఆరు సంవత్సరాలుగా ఎదురుచూపు

చెల్లని చెక్కులు ఇచ్చి దళారులు మోసం చేశారు

భూమి లేని కొందరికి ఉన్నట్టు సృష్టించి నష్టపరిహారం ఇప్పించారు

ప్రభుత్వం ఇస్తున్న 100 గజాల స్థలం, ఇల్లు, ఉద్యోగం కొల్పోతామని ఆవేదన

# నెరవేరిన వంద పడకల ఆసుపత్రి

మరిపెడ లో 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి రంగం సిద్ధం

మరిపెడ,తొర్రూర్ ఆస్పత్రుల నిర్మాణానికి గత ప్రభుత్వం లో శంకుస్థాపనలు

తొర్రూర్, మరిపెడ ఆస్పత్రుల నిర్మాణానికి టెండర్ దాఖలు





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ (సూర్య): సామాన్య ప్రజలకు కార్పో రేట్ స్థాయి వైద్యం అందించాలన్న లక్ష్యంతో గత బీఆర్ ఎస్ ప్రభుత్వం 100 పడకల ఆస్పత్రులను నిర్మిం చాలని సంకల్పించింది.నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం 100 పడకల ఆస్పత్రులను మంజూరు చేశారు. 2023 సెప్టెం బరు 28న మరిపెడలో మరిపెడ, తొర్రూర్ మండల కేంద్రాలకు100 పడకల ఆస్పత్రులను శంకుస్థాపన అప్పటి ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు, మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి లు హాజరై శంకు స్థాపన చేశారు. శంకుస్థాపనల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చింది. మరిపెడ ,తొర్రూ ర్ లో 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి రంగం సిద్ధం 3జిల్లాల సరిహద్దులో మరిపెడ మిగతా 5లో..

# వరంగల్ నగర అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

మొదటి పేజీ తరువాయి..

మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా వరంగల్ నగర అభివృద్ధి , ఐఆర్ఆర్, ఓఆర్ఆర్ , భద్రకాళి చెరువు , విమానాశ్రయం తదితర అంశాల పై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనలో అక్కడి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అనేక హామిలు ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని వరంగల్ నగర అభివృద్ధి పనులను యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రతి ప్రాజెక్ట్ కు సంబంధించిన డిపిఆర్ లను త్వరితగతిన తయారు చేయాలని , ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని సూచించారు. వరంగల్ నగరంలో





నిర్మించే రింగ్ రోడ్డు జాతీయ రహదారులకు కనెక్టివిటి ఉండేలా చూడాలని , ప్రాజెక్టుకు భూసేకరణ ను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, భద్రకాళి చెరువు శుద్ధీకరణ పనులను వేగవంతంగా చేపట్టాలని , ప్రాధాన్యత క్రమంలో పనులను చేపట్టి పూర్తి చేయాలని అధికారుల ను ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి దాన కిశోర్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మున్సిపల్ అడ్మిని స్ట్రేషన్ డైరెక్టర్ శ్రీదేవి, మైనింగ్ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్ లు డాక్టర్ సత్య శారదాదేవి, పి. ప్రావిణ్య తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల వివరాలు పకడ్బందీగా సేకరించాలి

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

## ప్రతి 500 ఇళ్ల దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలనకు ఒక సర్వేయర్ నియామకం

## పకడ్బందీగా గ్రూప్ - 2 పరీక్షలను నిర్వహించాలి

## డిసెంబర్ 14న డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవం

జనగామ అర్బన్, డిసెంబర్ 11 ,మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న సుమారు 80 లక్షల మంది వివరాలను డిసెంబర్ నెలాఖరు లోగా పకడ్బందీగా సేకరించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం, హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం, సభ్యులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, గ్రూప్ – 2 పరీక్షలు, అన్ని వసతి గృహాల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్లు, పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ₹మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన నేపథ్యంలో మనం చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ డిసెంబర్ 9 వరకు ఘనంగా నిర్వహించిన వేడుకలకు మరియు సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా పూర్తి చేసిన నందులకు జిల్లా కలెక్టర్లను,అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. డిసెంబర్ 5న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల యాప్ ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రజాపాలన ద్వారా మనకు సుమారు 80 లక్షల వరకు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు వచ్చాయని, ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా 80 లక్షల దరఖాస్తులకు సంబంధించి సంపూర్ణ వివరాలు డిసెంబర్ నెలాఖరు లోపు సేకరించాలని, ప్రతి 500 ఇండ్ల దరఖాస్తుల సర్వే కోసం ఒక సర్వేయర్ ను ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. పంచా యతీలలో ,మున్సిపాలిటీలలో,కార్పొరేషన్లలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను నియమించామని, వీరిని సమన్వయం చేసుకుంటూ వివరాల సేకరణ జరగాలని, షెడ్యూల్ ముందస్తుగానే ఇందిరమ్మ కమిటీల ద్వారా ప్రజలకు తెలియజేయాలని మంత్రి సూచించారు. ప్రస్తుతం మనం ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సేకరించే డేటా రాబోయే 4 సంవత్సరాలు ఉపయోగ పడుతుందని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని పక్కాగా వివరాల సేకరణ ఉండాలని అన్నారు. సర్వేలో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి ఫోటో నమోదు చేయాలని సూచించారు.ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిల్లలకు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమంతో పాటు ఈ విద్యా సంస్థలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని, పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన ఆహారం అందించే దిశగా కృషి చేయాలని అన్నారు. హాస్టల్స్ కు సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని, ఇందులో అధికంగా నూక వస్తుందని ఫిర్యాదులు ఉన్నాయని వీటిని పరిశీలించి కలెక్టర్లు నాణ్యమైన బియ్యం, విద్యా సంస్థలకు చేరేలా చూడాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ప్రజా పాలన ద్వారా సేకరించిన దరఖాస్తు లలో ఇందిరమ్మ ఇండ్ల కింద ప్రభుత్వానికి 80 లక్షల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సర్వేయర్ ద్వారా ఇంటింటికి తిరుగుతూ క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టడం జరుగుతుందని అన్నారు. జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు, ప్రతి 500 ఇండ్ల దరఖాస్తులు సర్వే కొసం ఒక సర్వేయర్ చొప్పున సర్వే చేసేందుకు అవసరమైన సిబ్బంది గుర్తించి వారికి శిక్షణ కార్యక్రమం 2 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. సర్వే కోసం నగరంలోని వార్డు అధికారులు, బిల్ కలెక్టర్, జూనియర్ అసిస్టెంట్, రూరల్ ప్రాంతాల్లో గ్రామ స్థాయి సిబ్బంది సర్వేయర్ లుగా నియమించాలన్నారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కొసం దరఖాస్తు చేసుకున్న ప్రజలకు యాప్ ద్వారా సిబ్బంది వివరాల సేకరణకు వస్తున్నారని ముందస్తు సమాచారం అందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం నూతన దరఖాస్తులు తీసుకోవడానికి వీలు లేదని, పాత దరఖాస్తుల పరిశీలన కొసం మాత్రమే సర్వే చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. ప్రతి సర్వేయర్ రోజుకు 20 ఇండ్ల దరఖాస్తుల సర్వే పూర్తి చేయాలని అన్నారు. గ్రూప్ – 2 పరీక్షలను ఎటువంటి







పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సీఎస్ అధికారులకు సూచించారు. డిసెంబర్ 14న జిల్లాలలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, మోడల్ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవి లో 40 శాతం డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని సీఎస్ ఆదేశించారు. డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులను ఆహ్వానించాలని, ముఖ్యంగా తల్లి హాజరయ్యే విధంగా చూసుకోవాలని అన్నారు. డైట్ చార్జీల పెంపు కార్యక్రమంలో మంత్రులు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు , పోలీస్ ఉన్నతాధికారులు, రెవెన్యూ డివిజన్ ఉన్నతాధికారులు పాల్గొనేలా చూడాలని సీఎస్ తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం మాట్లాడుతూ గ్రూప్ 1 ,గ్రూప్ 3 పరీక్షలను విజయవంతంగా నిర్వహించామని, ఈ సంవత్సరం చివరగా గ్రూప్ 2 పరీక్షలను డిసెంబర్ 15,16వ తేదీలలో రెండు దఫాలలో జరుగుతాయన్నారు. గ్రూప్ – 2 పరీక్షలలో అభ్యర్థులకు ప్రత్యేకంగా ఓఎంఆర్ షీట్ అందించడం జరుగుతుందని అన్నారు. గ్రూప్ – 2 పరీక్షల నిర్వహణ సంబంధించి చేసిన ఏర్పాట్లను, పాటించాల్సిన నియమాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రతి పరీక్ష చాలా కీలకమని, ఎక్కడ ఎటువంటి చిన్న పొరపాటు జరగకుండా పకడ్బందీగా పరీక్షను నిర్వహించాలని ఛైర్మన్ కలెక్టర్లను కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో ₹జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని, సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. వార్డుల వారీగా లాగిన్ ఏర్పాటు చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వివరాలను క్షుణ్ణంగా, సజావుగా యాప్ లో నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో లు గోపిరాం, వెంకన్న, ఏసీపీ పార్థసారథి, జడ్పీ సీఈవో మాధురీ షా, సీపీఓ పాపయ్య, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, డిఈఓ రమేష్, హౌజింగ్ ఈఈ దామోదర్ రావు, ఇతర సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన చేసి

# ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి



**విద్యాతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారు**

**స్వచ్ఛంద సంస్థల సహకారంతో**

**జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా**

**అన్ని దానాలలో కన్నా విద్యా దానం గొప్పది**

**రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క**





ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 11 (మేజర్ న్యూస్): రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కేటాయించే నిధులతో సరిపోదని, స్వచ్ఛంద సంస్థల ద్వారా పలు కార్యక్రమాల ద్వారా అభివృద్ధి సాధించుకోవాలని రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశపు మందిరంలో క్వాల్ కం కంపెనీ, ట్రా న్స్ఫరం పాఠశాలల యాజమాన్యం సంయుక్తంగా 9, 10వ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థుల కు నాణ్యమైన పాఠశాల బోధనలను బోధించడానికి ఇంగ్లీష్, గణితం, సైన్స్ పాఠాలను బోధించే అధ్యాపకులకు, ప్రధానోపాధ్యాయులకు శిక్షణ తరగతులను నిర్వహించే సందర్భంలో రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి.సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ మహేందర్ జి, ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, ప్రిన్సిపాల్ ఎన్కెనర్, క్వాల్కామ్ సుధీర్ కుమార్ సుంకర, ప్రోగ్రామ్ డైరెక్టర్ శ్రద్ధా ఝా, హెడ్-ప్రోగ్రామ్, క్వాలిటీ ఇంప్లిమెంటేషన్ స్పెషలిస్ట్ నేహా రానా లతో కలిసి పుస్తక ఆవిష్కరణ చేసి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన చేసే ఉపాధ్యాయులు నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన చేస్తే విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని అన్నారు. అన్ని రంగా లను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం కేటాయించే నిధులు సరిపోతు న్నప్పటికీ స్వచ్ఛంద సంస్థల సహకారంతో మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని, గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో విద్యను బోధించడానికి ఉపాధ్యాయులకు స్వచ్ఛంద సంస్థల వారు శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం ఆశించదగ్గ విషయమై అన్నారు. ప్రపంచ విషయాలను గ్రామీణ ప్రాంతాల ప్రజలు తెలుసుకున్నప్పుడే విద్యా బోధన మెరుగుపడినట్లు అవుతుందని, ఈ విషయంలో గ్రామీణ ప్రాంతంలో విద్య బోధించే ఉపాధ్యాయులు చొరవ చూపాలని కోరారు. రెండు సంస్థల వారు మెరుగైన విద్యను బోధించడానికి ఇతర రాష్ట్రంలో చేపట్టిన కార్యక్రమాలు విజయవంతం అయ్యాయని, ఆ రెండు సంస్థలు రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా ములుగు లో నిర్వహించడం జిల్లా కలెక్టర్ కృషి యేనని కొనియాడారు. అన్ని దానాలలో కన్నా విద్య దానం గొప్పదని ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలు విద్య అభ్యసించే విద్యార్థులను తమ కన్నబిడ్డల్లా చూసుకోవాలని, ప్రతిరోజు విద్యార్థుల అభ్యసించిన విద్యపై ఒక గంట పాటు సమయం కేటాయించి ఉత్తమ విద్యార్థుల తీర్చిదిద్దాలని అన్నా రు. సమాజానికి మనం ఏం చేస్తున్నామో అదే తరహాలో సమాజం మనకు మేలు చేస్తుందని, రాష్ట్రంలో అద్భుతమైన మార్పు రావాలంటే విద్యతోనే సాధ్యమవుతుందని అన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి 20 సంస్థలతో ఒప్పందం జరిగిందని ఆయా సంస్థల సహకారంతో ప్రజలకు అవసరం ఉన్న అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. పట్టణాల్లో ఉన్న విద్యార్థుల కంటే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు పలు విషయాలలో అవగాహన కలిగి ఉంటారని, ఒక ఇంట్లో ఒకరు చదువుకొని ఉంటే ఆ కుటుంబం పూర్తిస్థాయిలో బాగుపడుతుందని మంత్రి అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలో విద్యను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, విద్యతోపాటు ప్రతి విద్యార్థికి ప్రతిభకు సంబంధించిన సూచనలు చేసి జీవితంలో వారు ఉన్నత స్థానాల్లో నిలిచే విధంగా ఉపాధ్యాయులకు చేయాలని అన్నారు.

గతంలో పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు, నాణ్యమైన విద్యా బోధన లేకపోవడంతో విద్యార్థులు విద్యలో రాణించలేకపోయారని, నేడు నూతన పరిజ్ఞానంతో విద్య బోధించడానికి స్వచ్ఛంద సంస్థల వారు ముందుకు రావడం హర్షనీయమని అన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ శిక్షణ తరగతులను ములుగు మండలంలోని బండారుపల్లి, మదనపల్లి, వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ గ్రామాల్లోని పాఠశాలలో గణితం, ఇంగ్లీష్, సైన్స్ పాఠ్య పుస్తకాలపై ఢిల్లీ అధికారులు శిక్షణ తరగతులు నిర్వహించనున్నరనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, డిఈఓ పాణిని, మేనేజర్ లీడర్షిప్, కమ్యూనిటీ ప్రోగ్రామ్ హితేష్ దశభయ, టెక్నికల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మిహిర్ పాండా, 20 పాఠశాలలు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఆయా పాఠ్యపుస్తకాల ఉపాధ్యా యులు పాల్గొన్నారు.



## భగవద్గీతతో వ్యక్తిత్వ వికాసం

### పంచముఖిలో భగవద్గీత శ్లోకాల పఠన పోటీలు

### ప్రధాన కార్యదర్శి ల్యాద లింగమూర్తి

గీసుగొండ డిసెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య): భగవద్గీత మన సం పూర్ణ వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని శ్రీ రాధాకృష్ణ ఆధ్యాత్మిక సేవా సంస్థ వరంగల్ ప్రధాన కార్యదర్శి ల్యాద లింగ మూర్తి అన్నారు. బుదవారం గీసుగొండ మండలంలోని పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో గీతా జయంతి సందర్భంగా శ్రీ రాధాకృష్ణ ఆధ్యాత్మిక సేవా సంస్థ వరంగల్ ఆధ్వర్యంలో పాఠశాల,కళాశాల స్థాయి విద్యార్థులకు భగవద్గీత శ్లోకాల పఠన పోటీలు నిర్వహించారు.పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి,ద్వితీయ,తృతీయ బహుమతి తో పాటు ప్రత్యేక బహుమతులు అందజేశారు.పాఠశాల నుండి కౌడాల మహాలక్ష్మి (మోడల్ స్కూల్), బి.శ్రీకర్ జడ్.పి.హెచ్.ఎస్ (గీసుగొండ )కీర్తి (జడ్.పి.హెచ్.ఎస్ ధర్మారం),ప్రవస్(గీసు గొండ);బహుమతులు పొందారు.ప్రభుత్వ జూని యర్ కళాశాల నుండి విద్యార్థులు బి.మేఘన,బి.జానకి,కారట్ల పెల్లి భవాని బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు పుల్లురు కృష్ణమూర్తి,ప్రధాన కార్యదర్శి ల్యాద లింగమూర్తి,వెలుగు ప్రభాకర్,శంకర్ రావ్, పాండురంగం,సదానందం,ఆలయ చైర్మన్ సీతా ఆనంద్ సా,కుమార్ సా,డి.స్వామి, డి.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి గణిత టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన విద్యార్థిని



చిట్యాల, డిసెంబర్ 11 మేజర్ న్యూస్: మండలంలోని నైన్ పాక ఉన్నత పాఠశాలకు చెందిన ధనలక్ష్మి అనే విద్యార్థిని రాష్ట్ర స్థాయి గణిత శాస్త్ర టాలెంట్ టెస్ట్ కి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళా రెడ్డి తెలిపారు. జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్టులో జెడ్ పి హెచ్ ఎస్ నైన్ పాక పాఠశాల నుండి ధనలక్ష్మి పదవ తరగతి విద్యార్థిని మొదటి బహుమతి గెలుచుకుంది. రాష్ట్ర స్థాయి గణిత టాలెంట్ టెస్టులో పాల్గొనుటకు జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్ కి ఎంపికైన విద్యార్థి ధనలక్ష్మిని బుధవారం పాఠశాల జన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఊర్మిళా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు ప్రణీత, విజయశాంతి, సుధాకర్ స్వాతి, పల్లవి, ప్రవీణ్, కుమార్, సుజాత, రమేష్, రాజయ్య , రఘు, బండి ప్రసాద్ గౌడ్, సుభాషిని, నాగరాజు పాల్గొన్నారు.

## పాత్రికేయులపై దాడి అమానుషం

**మోడెం సారంగపాణి లక్నవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు**

**దాడిని ఖండిస్తూ రాజకీయ పార్టీల సంఘీభావం**

**తహసిల్దార్ సృజన కుమార్ కు వినతిపత్రం**



గోవిందరావుపేట, డిసెంబర్ 11 (మేజర్ న్యూస్ సూర్య) : హైదరాబాదులో సినీ నటుడు మోహన్ బాబు విషయంలో పాత్రికేయులపై జరిగిన దాడి అమానుషం అని ఈ దాడిని ఒక ముక్త కంఠంతో ఖండిస్తున్నామని లక్నవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోడం సారంగపాణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పాత్రికేయులపై దాడిని నిరసిస్తూ స్థానిక తహసి ల్దార్ కార్యాలయంలో నిరసన కార్యక్రమం చేపట్టి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తహసిల్దార్ సృజన్ కుమార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ సెలబ్రిటీ మోహన్ బాబు కుటుంబ విషయంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలకు అందించాలన్న కవరేజీలో భాగంగా వెళ్లిన పాత్రికేయులపై సినీ నటుడు మోహన్ బాబు రౌడీ మాదిరిగా వ్యవహరించి దాడికి పాల్పడడం దుర్మార్గమైన చర్య అన్నారు. భవిష్యత్తులో పాత్రి కేయులపై ఇలాంటి దాడులు తలెత్తకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పాత్రికేయులపై దాడి కి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించే విధంగా చట్టాలు తయారు చేయాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి పలు రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. సిపిఐ ఎం నాయకులు గుండు రామస్వామి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లాకావత్ నరసింహ నాయక్, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి నెమలి నరసయ్య లు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విలేకరులు సామా బుచ్చిరెడ్డి, బత్తిని వెంకట్, తుక్కని ఎల్లారెడ్డి, కళ్లెం రవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ చైర్మన్ ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు



తరిగొప్పుల డిసెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య) : హైదరాబాద్ నగర గ్రంథాలయ చైర్మన్ గా తరిగొప్పుల మండల మండలంలోని బొంత గట్టు నాగారం గ్రామానికి చెందిన కేసిరెడ్డి ఉపేందర్రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా మండలంలోని బొంత గట్టు నాగారం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ కు తరలి వెళ్లి వారికి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమాల ఉద్దేశించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో వారి అనుకూలమైన వ్యక్తులకే తప్ప సామాన్య ప్రజలకు పదవులు అందలేదని వారు గుర్తు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పార్టీలో కొనసాగుతున్న వారికి సరేనా గౌరవం దక్కిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో నాం శ్రీనివాస్ రాజు నాగరాజు రవి సాంబశివ రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

### జిల్లా వ్యాప్తంగా 33,005 మంది అభ్యర్థులు హాజరు

### 82 పరీక్ష కేంద్రాలు

### హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

హనుమకొండ, డిసెంబర్ 11 , మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ నిబంధన ప్రకారం పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటరెడ్డి, సంబధిత జిల్లా అధికారులతో కలిసి గ్రూప్ 2, పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్ 2, పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం, పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా (82) పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 33,005 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారని పేర్కొన్నారు. డిసెంబర్ 15వ తేదీ ఉదయం 10. 00 గంటల నుండి 12. 30 వరకు, మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5.30 వరకు , డిసెంబర్ 16వ తేదీ ఉదయం 10.00 గంటల నుండి 12.30. వరకు, మధ్యాహ్నం 3. గంటల నుండి సాయంత్రం 5. 30 వరకు నాలుగు దఫాలుగా పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రంలోకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలని, మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్స్ వస్తువులతో రాకూడదని తెలిపారు.పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 144, సెక్షన్ విధించి, రక్షణ చర్యలు తీసుకుని ఆ ప్రాంతంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు పరీక్షకు ఉదయం 8:30 నిమిషాలకు మధ్యాహ్నం పరీక్షకు 1.30 కు పరీక్ష కేంద్రంలోనికి హాజరుకావాలని అన్నారు .పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సదుపాయం సరి చూసుకోవాలని, టాయిలెట్స్, త్రాగునీరు, అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులకు సూచించారు,పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు,విద్యుత్ అంతరాయం రాకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.కేంద్రాల వద్ద సానిటేషన్ నిర్వహించాలని, పరీక్షలు జరిగే సమయాలలో అభ్యర్థుల సౌకర్యార్థం బస్సుల సమయాలను మార్చాలని సూచించారు. ఆర్టీసీ అధికారులు, బట్టుపల్లి లోని ఎస్ ఆర్ ప్రైమ్ కళాశాల పరీక్షా కేంద్రం కేటాయించబడిన అభ్యర్థులకు హనుమకొండ బస్టాండ్ నుంచి పరీక్ష జరుగు తేదీలలో ఉదయం 7 గంటలు మరియు 8 గంటలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా అధికారులు, గ్రూప్ 2, పరీక్షల ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల నుంచి వినతులను స్వీకరించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు



హనుమకొండ డిసెంబర్ 11, మేజర్ న్యూస్ (సూర్య): హనుమకొండ రాంనగర్ లోని కొండా దంపతుల క్యాంపు కార్యాలయం లో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రజల నుంచి విజ్ఞప్తులను, వినతులను స్వీకరిస్తు ప్రజల సమస్యలను సావధానంగా వింటూ సంబంధిత శాఖల అధికారు లతో అప్పటికప్పుడే ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. దీర్ఘకాలంగా వేచి చూస్తున్న తమ సమస్యలు పరిష్కారాని కి నోచుకోవడం తో ప్రజల లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు ఎల్లవేళలా కొండా దంపతులు అందుబాటు లో ఉంటారని ఏ సమస్యలున్నా ప్రజలు ఎలాంటి పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చునని కార్యకర్తలకు నాయకులకు ఏ ఆపద వచ్చిన కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు ప్రజలకు మరోసారి స్పష్టం చేశారు.






## బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! నా క్లయింటు పల్లె ఉదయ్, వయస్సు: 34 సం, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి, నివాసం: ఇంటి నెంబర్: 11-4-235, క్రిస్టియన్ కాలనీ, వరంగల్, వరంగల్ జిల్లా. వాస్తవ్యులు స్థిర ఇల్లు కొనుగోలు చేయుటకునిర్ణయించు కొనియుండగా ఈ దిగువషెడ్యూలు దాఖల గల నివాస గృహం మరియు ఖాళీ స్థలం గల ఇల్లు యొక్క ఇంటి నం.11-5-4 యొక్క విస్తీర్ణం: 170-00 చదరపు గజములు, క్రిస్టియన్ కాలనీ, వరంగల్, వరంగల్ జిల్లా యందు గల ఇల్లుని చెట్టుపల్లి అనిల్, తండ్రి: లేట్ రాబిన్ సన్, వయసు: 56 సంలు, వృత్తి: ఫ్యామిలీ పెన్షనర్, నివాసం: ఇంటి నెంబర్ : 11-5-4, క్రిస్టియన్ కాలనీ, వరంగల్, వరంగల్ జిల్లా., వాస్తవ్యుల భార్య లేట్ శ్రీమతి వాస్కుల సత్యవేదం వాస్కుల మల్లేశం నెల్సన్, తండ్రి: లేట్ . సాయిలు, నివాసం: హైదరాబాద్.. వాస్తవ్యుల నుండి సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంటు నం. 8237/2017 ద్వారా తేదీ: 21-08-2017 రోజున కొనుగోలు చేయడం జరిగింది. వాస్కుల సత్యవేదం మరణానంతరం అట్టి ఇల్లును వారి భర్త అయినా చెట్టుపల్లి అనిల్ స్వాధీనంలో ఉన్నటువంటి సదరు ఆస్తిని విక్రయించుటకు తమకు అధికారములు కలవని నా క్లయింటును విశ్వసింపజేయగా నా క్లయింటు విశ్వసించి సదరు షేద్యూలు దాఖల గల ఆస్తిని కొనుగోలు చేయుటకు విక్రయ ఒప్పందము కుదుర్చుకొనియున్నారు. కావున నా క్లయింటు సదరు విషయంను విస్వసించి, సదరు ఆస్తికి పూర్తి క్రయధనము చెల్లించి సదరు షేడ్యూలు గల ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొని స్వాధీన పరుచుకొనుటకు సంసిద్ధులై ఉన్నారు. కావున ఇట్టి ప్రకటనలో చూపబడిన షేడ్యూలు దాఖల ఆస్థిపై ఎవరికైనను ఎటువంటి లావాదేవీలున్నను, హక్కు అధికారములు, ఋణ తాకట్టులు గాని, అభ్యంతరములు గాని ఉన్నచో ఈ ప్రకటన తేది నుండి (7) దినములలోగా ఆధారపూరిత సాక్ష్యములతో వ్రాతపూర్వకంగా ఈ దిగువ చిరునామాకు తెలియజేయగలరు. గడువు ముగిసిన పిదప వచ్చునటువంటి అభ్యంతరములు చెల్లనేరనివిగా పరిగణించ బడును, మరియు షేడ్యూలు గల ఆస్తిపై ఎటువంటి అభ్యంతరములు, ఆటంకములు లేవని నా క్లయింటు భావించి సదరు ఆస్తి యొక్క రిజిస్ట్రేషన్ వ్యవహారములు పూర్తిచేసుకొనగలరు. లోగడ వ్యవహారములకు మరియు నష్టపరిహారములకు నా క్లయింటు ఏ మాత్రము భాద్యులు కారు.
నివాస గృహము మరియు ఖాళీ స్థలము MT roof గల ఇల్లు యొక్క ఇంటి నెంబరు

### షెడ్యూల్ దాఖల ఆస్తి హద్దులు

11-5-4 యొక్క విస్తీర్ణము 170 చదరపు గజాలు, క్రిస్టియన్ కాలనీ, వరంగల్, వరంగల్ జిల్లా యందుగల దాని హద్దులు
తూర్పు- Exisiting 30-WIde municipal C.C road
పడమర-municipal park land
ఉత్తరం- House number 11-5-3 of M. Narsaiah
దక్షిణం-House number 11- 5- 5 of. V. Sayanna

సి.హెచ్ ఆగారెడ్డి
అడ్వకేట్ -నోటరీ
నక్కలగుట్ట,NPDCL
హనుమకొండ, హనుమకొండ జిల్లా
ఫోన్ నెంబర్ 9490380382

# గ్రూప్ - 2 పరీక్ష నిర్వహణకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి

### గ్రూప్-2 పరీక్షకు 16 కేంద్రాలలో 5470 మంది అభ్యర్థులు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, డిసెంబర్ 11 ,మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో గ్రూప్ - 2 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గ్రూప్ - 2 పరీక్ష నిర్వహణ, బయోమెట్రిక్ విధానంపై చీఫ్ సూపరింటెండెంట్ లు, ఐడెంటిఫికేషన్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ లు, డిపార్టుమెంటల్ అధికారులు, లోకల్, జాయింట్ రూట్ అధికారులు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ లకు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 783గ్రూప్-2 పోస్టులకు గాను నాలుగు పేపర్ల వారీగా ఈ నెల 15వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ - 1 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ - 2 పరీక్ష, అలాగే 16వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ - 3 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ - 4 పరీక్ష జరగనుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 5471 మంది అభ్యర్థులు 16 పరీక్ష కేంద్రాల్లో ఈ గ్రూప్-2 పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్ లు 16 ,డిపార్ట్మెంటల్ అధికారులు 16, అబ్జర్వర్ లు 16, ఫ్లయింగ్ స్క్వాడ్ లు 5, బయోమెట్రిక్ అధికారులు 43, ఐడెంటిఫికేషన్ అధికారులు 52, నాలుగు రూట్లలో నలుగురు లోకల్, జాయింట్ రూట్ అధికారులను నియమించినట్లు తెలిపారు. వంద శాతం బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. పరీక్ష హాల్లో పరీక్ష ప్రారంభానికి ముందే ఓఎంఆర్ షీట్ పై ఇన్విజిలేటర్ లు పరీక్షార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఓఎంఆర్ షీట్ లో అత్యంత జాగ్రత్తగా అభ్యర్థులు వారి వివరాలను కేటాయించిన ఆయా బ్లాకుల్లో తప్పులు లేకుండా నమోదు చేసేలా చూడాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలన్నారు. పరీక్ష సమయానికి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాలను సంబంధిత అధికారులు సందర్శించి, మౌలిక వసతులను కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ కిట్, సిబ్బంది అందుబాటులో ఉండాలని, పరీక్ష పేపర్లు, ఓఎంఆర్ షీట్ లను పకడ్బందీగా, తగిన జాగ్రత్త చర్యల నడుమ తప్పనిసరిగా ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు తరలించాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సమయానుకూలంగా వ్యవహరించాలన్నారు.ఇన్విజిలేటర్ లతో సమావేశాలను ఏర్పాటు చేయాలని, సెంటర్ లలో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని, అభ్యర్థుల హాల్ టికెట్, గుర్తింపు పొందిన ప్రభుత్వ ఐడీ కార్డును సరిగా చూడాలని, నిర్దేశించిన రూట్ లలో మాత్రమే ప్రశ్న పత్రాలు, ఓఎంఆర్ పత్రాలను తీసుకొని వెళ్ళాలని, పోలీసు బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని



చీఫ్ సూపరింటెండెంట్ లు, ఫ్లయింగ్ స్క్వాడ్ లు, రూట్ అధికారులు, అబ్జర్వర్ లు, ఐడెంటిఫికేషన్ అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు.

### అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ కీలక సూచనలు...

అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా గ్రూప్-2 హాల్ టికెట్ లను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. పరీక్షార్థులు హాల్ టికెట్ ను ఏ4 సైజ్ పేపర్ లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు ఫోటోను అతికించాలన్నారు. డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్ తో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్ సైట్ లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి



ఇన్విజిలేటర్ కు అందించాలని తెలిపారు.పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని, పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, అభరణాలు ధరించరాదని సూచించారు. పరీక్షార్థులు మెహిందీ, తాత్కాలిక టాటూలను వేసుకోరాదని స్పష్టం చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ ను, బ్లూ (లేదా) బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు. పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అర్ధగంటకోసారి బెల్ మోగుతుందని తెలిపారు. అదే విధంగా మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతకు ముందు బయోమెట్రిక్ విధానంపై అధికారులు, ఇన్విజిలేటర్ లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు .అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 9052308621 టోల్ ఫ్రీ నంబరులో సంప్రదించి, వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు.సమీక్ష సమావేశంలో ఏసీపీ పార్థసారథి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, డీఎంహెచ్ఓ మల్లికార్జున్ రావు, డీఏఓ రామారావు నాయక్, పోలీసు శాఖ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన వంద పడకల ఆసుపత్రి

మొదటి పేజీ తరువాయి..

ఖమ్మం- సూర్యాపేట- మహబూబాబాద్ జిల్లాలకు మరిపెడ పట్టణ కేంద్రం సరిహద్దు కావడంతో పాటు రెండు హైవే ల మధ్యలో ఉండడం వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండంతో మరిపెడ చుట్టూ ఎక్కువగా ప్రమాదాలు జరుగు తుంటాయి.మరిపెడ పట్టణం వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది. వివిధ గ్రామాల ప్రజలకు వ్యవసాయధార పంటలు పండిస్తారు. మండల ప్రజలకు ఏదయినా సమస్య వస్తే స్థానిక ఆస్పత్రికి తరలివస్తారు.10 పడకల ఆస్పత్రి లో పేషంట్ల తో కిటకిటలాడుతుంది.మరిపెడ ప్రజలకు అసౌకర్యానికి గురౌతున్నారు. ఖమ్మం- సూర్యాపేట -మహబూబాబాద్ జిల్లా కేంద్రాలలోని ప్రైవేట్, ప్రభుత్వ ఆస్పత్రుల ను ఆశ్రయిస్తారు. మరిపెడ పట్టణములో ఉన్న 10 పడకల ఆరోగ్య కేంద్రాన్ని గత పాలకులు 100 పడకలు ఆస్పత్రి ని మంజూరు చేశారు. నిర్మాణానికి శంకుస్థాపన పనులు చేశారు.ఈ క్రమంలో మరిపెడ పట్టణంలో ఆస్పత్రి ఏర్పాటు చేస్తున్నారని తెలిసి ఇక్కడి ప్రజలు ఎంతో మురిసిపోయారు. కానీ,పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. ఎన్నికల్లో వాగ్దానం చేసిన డోర్న్ కల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి వైద్య,ఆరోగ్య శాఖమంత్రి దామోదర్ నర్సింహ కలిశారు. మంత్రి సానుకూలం వ్యక్తం చేశారు.ఆస్పత్రుల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో వంద పడ'కల' నెరవేరింది. మరిపెడ,తొర్రుర్ లో100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి టెండర్ ప్రక్రియను ప్రకటించింది.24 గంటలు






రోగులకు వైద్యం.. మరిపెడ లో 100 పడకల ఆస్పత్రి నిర్మాణం చేపట్టితే రోగులకు వైద్య సదుపాయం 24 గంటలు అందుబాటులో ఉంటుంది. ఎక్కువ సంఖ్యలో వివిధ విభాగాల కు చెందిన వైద్యులు నియామకం అవుతారు.ఆస్పత్రి ఏర్పాటుతో ప్రయోజనాలు ..వంద పడకల ఆస్పత్రి ఏర్పాటైతే డివిజన్ ప్రజల కు అనేక రకాల వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి. వివిధ విభాగాలకు చెందిన వైద్యులు అందుబా టులోకి వస్తారు. గైనిక్, ఫిజీషియన్, సర్జన్, ఆర్థోపెడిక్, పిడియాట్రిక్, ఫిజియోథెరపీ, న్యూరో, డెంటల్, అనస్థీషియా వైద్యుల సేవలు అందుబాటులోకి వస్తా యి. అత్యవసర సేవల విభాగం అందుబాటులోకి వస్తుంది. అంతేగాకుండా ట్రామాకేర్ సెంటర్, బ్లడ్ బ్యాంకు, 24గంటల పాటు వైద్య సేవలు, అంబులెన్స్ సేవలు, అపరేషన్ థియేటర్స్, పోస్టుమార్టం సేవలు, ఎస్ఎన్సీయూ సేవలు అందుబాటులోకి వస్తాయి. ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.రామచంద్ర నాయక్ కాంగ్రెస్ పార్టీ అధికారం లో రాగానే తొర్రుర్ డివిజన్ కేంద్రం తో పాటు, మరిపెడ పట్టణంలో వంద పడకల ఆస్పత్రి నిర్మాణం చేపట్టుతామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం నిల బెట్టుకుందని ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను అమలు పరుస్తామన్నారు.మరిపెడ ఆస్పత్రి నిర్మాణానికి టెండర్ ప్రక్రియ ను దాఖలు చేశారన్నారు. ఆస్పత్రి నిర్మాణం తో అన్ని సదుపాయాలు, అవసరమైన వైద్యులు,సిబ్బంది నియామకాలు ఉంటాయన్నారు.



# పారదర్శకంగా సర్వే నిర్వహించాలి

### వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఎస్ శాంత కుమారి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా చేపట్టాలనిమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఎస్ శాంత కుమారి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి లు అన్నారు. బుధవారం డా బిఆర్.అంబేద్కర్ సచివాలయం నుండి ఇందిరమ్మ ఇండ్లు సర్వే, సంక్షేమ వసతి గృహాలు, అంగన్ వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఆహార నాణ్యత తదితర అంశాలపై తదితర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజాపాలన కార్యక్రమాలు విజయవంతమయిన సందర్భంగా జిల్లా కలెక్టర్ల ను, జిల్లా యంత్రాంగాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం తరుపున ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 80 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. ప్రతి 500 మందికి ఒక అధికారిని నియమించామని ఈ నెల చివరి లోపు ఇందిరమ్మ యాప్ లో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు.గ్రామాల్లో, మున్సిపల్, కార్పొరేషన్ లో ఇందిరమ్మ కమిటీ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సర్వే కి వెళ్లే ముందురోజు ఆ గ్రామం లో ఎక్కడికి వెళ్తున్నారో సమాచారం ఇవ్వాలన్నారు. ఏ ఒక్కరు మిస్ అవ్వకుండా సమగ్ర సమాచారం నమోదు చేయాలన్నారు4.50 లక్షల మందికి మొదటి దశలో ఇండ్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. రాబోయే 4 సంవత్సరాల్లో అర్హులైన ప్రతి ఇక్కరికి ఇవ్వనుట్లు తెలిపారు.ముమ్మందు ఈ డేటా ఉపయోగపడేలా లేటెస్ట్ టెక్నాలజీ తో యాప్ ని రూపొందించడం జరిగిందని తెలిపారు.ఐడిఓసి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు.

# మీడియాపై దాడిని ఖండిస్తూ జర్నలిస్టుల నిరసన



## పత్రికా స్వేచ్ఛను కాపాడాలని జర్నలిస్టు సంఘాల నేతల పిలుపు

ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 11 (మేజర్ న్యూస్): పత్రికా స్వేచ్ఛను పాలకులు కాపాడాలని జర్నలిస్టు సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలో జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో మీడియాపై సినీ నటుడు మోహన్ బాబు దాడిని ఖండిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో బుధవారం నిరసన తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల నాయకులు మాట్లాడుతూ హైదరాబాదులో మంగళవారం మంచు మోహన్ బాబు మీడియాపై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. తక్షణమే అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మోహన్ బాబు మీడియా ప్రతినిధులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. మీడియా ప్రతినిధులపై దుర్భాషలాడుతూ దాడి చేయడం సరికాదని అన్నారు. మీడియాపై దాడులు చేసే వారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని జర్నలిస్ట్ సంఘాలు కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షఫీ అహ్మద్, పిట్టల మధుసూదన్, జంగిలి కోటేశ్వరరావు, అంకం వినయ్ కుమార్, గాదం దేవేందర్, జాలిగం శ్రీనివాస్, నర్రా రఘువీర్, ముకులోతు శరత్, మహమ్మద్ జలీల్, మాట్ల సంపత్, తోట అనిల్ కుమార్, ఆలుగొండ రమేష్, నల్లబెల్లి సాంబయ్య, గుగ్గిళ్ళ సుజన్, బానోతు వెంకన్న, సంజీవ, పొనుగంటి స్వామి, ఆవుల వెంకన్న, సతీష్, సుమన్, బిక్షపతి, హరీష్, హరినాథ్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.



## పెరటి కోళ్ళ పెంపకం యూనిట్ ను ప్రారంభించిన మంత్రి సీతక్క

వెంకటాపూర్(రామప్ప) డిసెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపూర్ మండలకేంద్రంలో వెన్నెల మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో చేపట్టిన పెరటి కోళ్ల పెంపకం మదర్ యూనిట్ నుండి బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ లబ్ధిదారులకు బుధవారం పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క చేతులమీదుగా కోడి పిల్లలను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ప్రస్తుతం బాయిలర్ కోళ్ల తినడం ద్వారా అనేక రోగాలు పాలవుతున్నారనే విషయం ప్రజలు తెలుసుకోవడంతో పెరటి కోళ్ల పెంపకం వైపు ఎక్కువ మొగ్గు చూపుతున్నారని అన్నారు. అందుకోసం మహిళాశక్తిలో భాగంగా మహిళా సంఘ సభ్యులకు అదనపు ఆదాయంగా చేకూర్చే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇటువంటి అవకాశాలతో భవిష్యత్తులో మహిళ సంఘాల సభ్యులు అభివృద్ధి చెందాలని సూచించారు.ములుగు జిల్లాలో ఉన్న మేడారం జాతర సమయానికి పెరటి కోళ్ళ పెంపకం చేపట్టడం ద్వారా మహిళలు అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు.అనంతరం జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)సంపత్ రావు మాట్లాడుతూ. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా 17 రకాలైన పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకు వచ్చిందని తెలిపారు.ఈ పథకాల్లో భాగంగా మదర్ యూనిట్ కోళ్ల పెంపకం, అలాగే పెరటి కోళ్ల పెంపకం కూడా చేపట్టడం జరిగిందని ఇది మండలానికి ఒక యూనిట్ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం చందన గ్రామ సమైఖ్య రుద్రమదేవి మహిళా స్వయం సహాయక సంఘంలోని సభ్యురాలు సాద సంజనకు రూ.2లక్షల 91 వేల రూపాయల శ్రీనిధి ద్వారా ఋణం ఇవ్వటం జరిగిందని,45 రోజులు కోడి పిల్లలను పెంచిన తర్వాత బ్యాక్ యార్డ్ పౌల్ట్రీగా మండల పరిధిలో ఉన్నటు వంటి స్వయం సహాయక సంఘ సభ్యులకు 50నుండి 100 కోడి పిల్లలు ఒక యూనిట్ గా బ్యాంకు లింకేజీ, శ్రీనిధి ద్వారా లోన్ ఇవ్వటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్,అదనపు డిఆర్డీఓ బాలస్వామి,ఎంపిడిఓ రాజు, ఎంపిఓ శ్రీనివాస్ డిపిఎం లీలా కుమారి,మండల సమైక్య అధ్యక్షురాలు అజ్మీర కవిత, ఏపిఎం అలవాల రవి, ఉపాధ్యక్షురాలు రామిండ్ల జ్యోతి,కార్యదర్శి నరిగె కవిత, సిసిలు ఐలయ్య,సమ్మక్క, కవిత,మండల మహిళా సంఘ సభ్యులు, గ్రామ సమైక్య పాలకవర్గ సభ్యులు,వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తీర్చిన మాజీ ఎంపిటిసి తోట జనార్ధన్

కాటారం, డిసెంబర్ 11, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని జక్కు నరసింహులు కాలనీలో బోర్ మోటార్ చెడిపోయి త్రాగునీటి సమస్యతో గత 20 రోజులుగా ఇబ్బందులు పడుతున్నారు ఈ విషయంపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా స్పందించకపోవడంతో కాటారం మాజీ ఎంపిటిసి తోట జనార్ధనకు కాలనీవాసులు విన్నవించుకున్నారు. నీటి సమస్యతో ఇబ్బంది పడ్డా అధికారులు స్పందించలేదు గ్రామ సర్పంచ్ లేకపోవడం, నిధులు లేకపోవడం వలన గ్రామ కార్యదర్శి మోటార్ కాలిన స్పందించడం లేదు. ఈ విషయంపై కాలనీవాసులు మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్ కు తెలియజేయడంతో వెంటనే స్పందించి కొత్త మోటర్ ను బిగించి కాలనీవాసులకు నీరు అందించారు. తన స్వంత ఖర్చులతో బోరు మోటర్ పెట్టినట్టు తెలియజేశారు. కొత్త మోటార్ బిగించినందుకు కాలనీ వాసులు తోట జనార్దన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాడి మల్లయ్య, రాజు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# కత్తెర పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**మొక్కజొన్న పంటలో లింగార్షక బుట్టలు ఏర్పాటు చేయాలి**

**తొలి దశలో రసాయనిక పురుగు మందులు వాడొద్దు**

**మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ బాబు**

గీసుగొండ డిసెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని పోతా రాజపల్లి లో మొక్కజొన్న పంటను గీసుగొండ వ్యవసాయ అధికారి హరిప్రసాద్ బాబు పరిశీలించి కత్తెర పురుగు నివారణకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట తొలి దశ నుంచి కండె తయారయ్యే దశ వరకు కత్తెర పురుగు ఉధృతంగా ఉంటుందని,మొదటి దశ గొంగళి పురుగులు ఆకులపై పత్రహరితాన్ని గోకి తింటాయని,గొంగళి పురుగు పెరిగే కొద్దీ ఆకు సుడులను, మొక్క కాండాన్ని తొలిచి రంధ్రాలు చేసి, పంటకు నష్టం చేకూరుస్తుందని తెలిపారు.తల్లి రెక్కల పురుగు జీవిత కాలం 1-3 నెలలు ఉంటుందని,ఇది 500 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించి పలు పంటలపై దాడి చేస్తుందని ఒక్కో తల్లి పురుగు 1000 కి పైగా గుడ్లను ఆకుల క్రింది భాగంలో పెడతాయని,లార్వా దశలో ఉన్నప్పుడు రాత్రి వేళలలో చాల చురుకుగా ఉంటాయని తెలిపారు.ఆకుల క్రింది భాగాలను తిని ఆకులను నాశనం చేసాక కాండం, కొమ్మలను తినడం మొదలు పెడతాయని అన్నారు. కత్తెర పురుగు నియంత్రణ, నివారణ కోసం మొక్కజొన్నను రబి లో నవంబర్ నెలలోనే ఒకేసారి విత్తుకునే విధంగా పంట సాగు చేసే రైతులంతా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు.కంచె పంటగా లేదా అంతర పంటగా నేపియర్ గడ్డి సాగు చేసుకుంటే పురుగు ఉధృతి తగ్గుతుందని,.విత్తిన10 రోజులకు పొలంలో 8-10 లింగాకర్షక బుట్టలు అమర్చి మగ రెక్కల పురుగుల సంఖ్యను బట్టి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.వేపనూనె (1500పి.పి. ఎం) 5ఎం.ఎల్ ఒక లీటర్ నీటికి కలిపి స్ప్రే చేస్తే తల్లి పురుగు పంటపై గుడ్లు పెట్టదని,ప్రతి 2-3 రోజులకోసారి పంటను పరిశీలిస్తూ గుడ్లు, పిల్లపురుగుల సమూహాలను ఏరి నాశనం





చెయ్యాలని,జీవ నియంత్రణ చర్యల్లో భాగంగా విత్తిన వారం తర్వాత ఎకరాకు 20,000 ట్రైకో గ్రామా బదనిక గుడ్లున్న ట్రైకో కార్డ్స్ అమర్చి పిల్ల పురుగులను అదుపులో పెట్టాలని,పంట తొలిదశలో రసాయనిక పురుగు మందులు వాడకుండా మిత్ర పురుగులను రక్షిస్తే అవి కత్తెర పురుగు పిల్లపురుగులను ఆహారంగా తిని పంటను కాపాడుతాయని తెలిపారు.ఇసుక 9 పాళ్ల, ఒక పాలు సున్నం కలిపిన మిశ్రమాన్ని సుడుల్లో వేస్తె పురుగు చర్మం చిట్లి మరణిస్తాయని,చివరగా రసాయనిక పురుగు మందుల్లైన క్లోరోపైరిఫాస్ 20%ఈసీ 500 మి.లీ. లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 5%ఎస్.జి 80గ్రా. లేదా స్పైనోసాడ్ 45%ఎస్.సి 60ఎం.ఎల్.లేదా,లాండా సైహాలోత్రిన్ 20%ఈసి 200మి.లీ ఒక ఎకరాకు సరిపడే నీటిలోకలిపి మొగి సుడుల్లో పడేవిధంగా స్ప్రే చెయ్యాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మొగిలిచర్ల క్లస్టర్ ఏఈఓ సంపత్,రైతులు ఉన్నారు.

# భూములు లాక్కున్నారు...

# నష్టపరిహారం ఇవ్వలేదు




గతఆరు సంవత్సరాలుగా ఎదురుచూపు

చెల్లని చెక్కులు ఇచ్చి దళారులు మోసం చేశారు

కోర్టు కేసుల పేరుతో సమస్యను నీరుగారుస్తున్నారు

భూమి లేని కొందరికి ఉన్నట్లు

సృష్టించి నష్టపరిహారం ఇప్పించారు

ప్రభుత్వం ఇస్తున్న 100 గజాల స్థలం,

ఇల్లు,ఉద్యోగం కోల్పోతామని ఆవేదన

జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన మెగా

టెక్స్ టైల్ పార్కు భూ నిర్వాసితులు

గీసుగొండ డిసెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య) చెల్లని చెక్కులు ఇచ్చి దళారులు తమను మోసం చేశారని కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లో భూమి కోల్పోయిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భూములు కోల్పోయిన రైతులకు పూర్తి స్థాయిలో నష్ట పరిహారం అందించాలని భూ నిర్వాసితులు జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా భూ నిర్వాసితులు కొంగర రవి మాట్లాడుతూ 2016 సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు కోసం శాయంపేట గ్రామ రైతుల వద్ద నుండి సుమారు 1300 ఎకరాలు భూమిని ప్రభుత్వం సేకరించిందని,అందులో అస్సైన్డ్ భూమి,పట్టా భూమి ఉందని తెలిపారు.అస్సైన్డ్ భూమి కి సంబంధించి చాల మంది రైతులు దళిత సామజిక వర్గానికి చెందినవారు ఉండటం తో గత ప్రభుత్వంలో అదికార పార్టీ కి చెందిన కొంత మంది దళారులు దళితులకు సంబందించిన భూమిని కొనుగోలు చేస్తాం అని బలవంతముగా చెల్లని చెక్కులు ఇచ్చి రైతులతో సంతకాలు చేపించుకుని నేటికి అవి దళారులు ఇచ్చిన చెక్కు డబ్బులు రాలేదని,ప్రభుత్వం నుండి వచ్చే నష్టపరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కొంత మంది రైతులు తమ భూమిలో సాగు చేసుకుంటున్న అధికారులు కావాలని మొఖా మీద లేరంటు సాకులు చెపుతూ వారికీ చెందల్సిన నష్టపరిహారం అందకుండా చేశారని తెలిపారు. అక్కడ భూమి లేని వారికి సర్వే నెంబర్లు మార్చి నష్టపరిహారమును అందచేశారని,కొంత మంది రైతులకు ఒక ఎకరం భూమి ఉంటె అందులో సర్వే చేసి వారికి 0.35 గుంటలు మాత్రమే ఉందని , అని మిగిలిన 0.5 గుంటల భూమిని పక్కన పెట్టి 0-35 గుంటలకు మాత్రమే నష్టపరిహారం అందించినట్లు ఆరోపించారు.ఇలా కొందరి రైతుల నుండి భూమిని తీసి అక్కడ భూమి లేని వారికీ భూమి ఉన్నట్టు నష్టపరిహారం అందించారని రైతులు తెలిపారు.అలాగే భూములపై ఎటువంటి కేసులు లేకున్నా కావాలని అట్టి భూములపై కోర్ట్ కేసులు ఉన్నాయని,రైతులకు నష్టపరిహారం అందించలేదని,ఈ సమస్య చాల మంది రైతులకు ఉందని తెలిపారు.గత ఆరు సంవత్సరాల నుండి సమస్యల పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఎవరు పరిష్కరించలేదని పేర్కొన్నారు.ఈ సమస్య పరిష్కరించకపోతే ప్రభుత్వం ఇచ్చే 100 చదరపు గజాల స్థలం, ఇల్లు, ఉద్యోగాలకు అర్హులం కాలేమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని సమస్య పరిష్కారించాలని రైతులు కోరారు.ఈ కార్యక్రమంలో కొంగర రవికుమార్,గాలి అనిల్, చల్లా మధు, చల్లా రమేష్, చల్లా భాస్కర్, గాలి అఖిల్, కొంగర రాజేష్, కొంగర భాస్కర్, కొంగర పోషయ్య, రాజకుమార్ ,గాలి రాజ్ కుమార్, గాలి ప్రకాష్, పొన్నాల, రాజు, ఐలయ్య, పర్కాల అనిల్, దర్శనం సుగునమ్మ,పొక్కుల ప్రవీణ్, పొక్కుల లింగమూర్తి, పొక్కుల మల్లేశం, గాలి యకమ్మ, గాలి రేణుక, పొక్కుల లింగమూర్తి, కొంగర రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్ 2 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య:గ్రూప్ 2 పరీక్ష నిర్వహణలో ఎలాంటి మాల్ ప్రాక్టీసు, అక్రమాలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో గ్రూప్ 2 పరీక్ష నిర్వహణపై చీఫ్ సూపర్ వైజర్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, రూటు అధికారులు, ఐడెంటిఫికేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులను ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 1.30 గంటల నుండి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఇస్తారని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విధించాలని తెలిపారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో పరీక్ష జిల్లా నోడల్ అధికారి విజయలక్ష్మి, పోలీస్ నోడల్ అధికారి కిషన్, కో ఆర్డినేటర్ వెంకన్న, విద్యుత్తు శాఖ ఎస్ ఈ మల్సూర్, ఆర్డీఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకే డబుల్ బెడ్ ఇల్లు కేటాయించాలి



స్టేషన్ ఘనపూర్,డిసెంబర్11 మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవాపూర్ గ్రామంలోని డబులు బెడ్ ఇల్లు అర్హులకే కేటాయించాలని కోరుతూ గ్రామస్తులు తహసిల్దార్ వెంకటేశ్వర్లుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంతింటి స్థలాలు ఉన్నవారికి, పెళ్లికాని వ్యక్తులకు డబుల్ బెడ్ ఇల్లు కెటయించడం జరిగిందన్నారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించకుండా, ఉమ్మడి కుటుంబంలో ఇద్దరికి మంజూరు చేయడం జరిగిందన్నారు.రాజకీయ పలుకుబడి, ధనం ఉన్న వారిని ఎంపిక చేసి వారికిడబుల్ బెడ్ ఇల్లు కేటాయించారని ఆరోపించారు.గ్రామసభ నిర్వహించకుండా, గ్రామస్తుల ప్రమేయం లేకుండా 3ఇండ్లు పంపిణీ చేశారని కేటాయించిన వాటిని రద్దుచేసి, గ్రామసభ నిర్వహించి నిజమైన అర్హులకు పంపిణీ చేయాలని వారు కోరారు.

## మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

వెంటనే అరెస్ట్ చేసి, కఠిన చర్యలు తీసుకోవాలి

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ వద్ద నల్ల బ్యాడ్జిలు,

హెల్మెట్లు ధరించి జర్నలిస్టుల నిరసన

హనుమకొండ డిసెంబర్ 11, మేజర్ న్యూస్ సూర్య: మీడియా ప్రతినిధులపై దాడి చేసి విచక్షణా రహితంగా వ్యవహరించిన నటుడు మోహన్ బాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆవరణలో బుధవారం జర్నలిస్టులు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. విధి నిర్వహణలో ఉన్న టీవీ9 జర్నలిస్ట్ రంజిత్, టీవీ 5 కెమెరామెన్ సూర్యం, ఈటీవీ కంట్రిబ్యూటర్ లపై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేసిన ఘటనను ఖండిస్తూ జర్నలిస్ట్ యూనియన్ల నేతలు, పలువురు జర్నలిస్టులు నల్లబ్యాడ్జిలు, హెల్మెట్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కేంద్రం స్పందించి ఆయనకు ఇచ్చిన పద్మశ్రీ అవార్డును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నటుడు మోహన్ బాబు, ఆయన అనుచరుడి వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేస్తూ ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న జర్నలిస్టులపై దాడి హేయమైన చర్యగా అభివర్ణించారు. మోహన్ బాబును అరెస్టు చేయాలని, ఆయనపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నల్లబ్యాడ్జిలు, తలలకు హెల్మెట్లు ధరించి ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం తక్షణమే మోహన్ బాబుపై కఠిన చర్యలు తీసుకొని మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి అమర్, టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్.లెనిన్, జిల్లా అధ్యక్షుడు మస్కపురి సుధాకర్, టీయూడబ్ల్యూజే-ఐజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేణుమాధవ్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, సీనియర్ జర్నలిస్టులు గిడుగు కృష్ణమోహన్, పొగాకుల అశోక్, కేకే, టీయూడ్బుజే-143 వరంగల్ జిల్లా కన్వీనర్ కక్కెర్ల అనిల్ కుమార్ గౌడ్, జర్నలిస్టులు పబ్బు సతీష్, వేణు, తిరుపతి, వెంకటరత్నం, రవిచంద్ర, చేతి శ్రీనివాస్, గొట్టె వెంకన్న, వేణుప్రసాద్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గోకారపు శ్యాంకుమార్, బొడిగ శ్రీను, సహాయ కార్యదర్శి పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు గుండబోయిన దిలీప్, దొమ్మటి శ్రీకాంత్, జనగాని ఆంజనేయులు, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వెంకట్, బూరం ప్రశాంత్, తోట తిరుమల్, అనిల్, వెంకట్, రాకేష్, పాషా,తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రారంభం

### విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

### రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క

ములుగు రూరల్, డిసెంబర్ 11 (మేజర్ న్యూస్ సూర్య): విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలనీ, ఉపాధ్యాయులు తరగతి గదిలో బోధన చేసే సందర్భంలో వాస్తవిక దృక్పథాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని దృష్టిలో ఉంచుకొని బోధించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. బుధవారం జాకారంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో ములుగు జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్స్పైర్ ప్రదర్శన రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి






అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పరిసరాల నుండి శాస్త్రీయ విజ్ఞానాన్ని నేర్చుకోవాలని, గతంలో శాస్త్రవేత్తలు అంతా కూడా సమాజాన్ని, ప్రకృతిని పరిశీలించి అనేక రకాల ఆవిష్కరణలు చేయడం జరిగింది, అందులో భాగంగా విమానాన్ని తయారు చేయడం, ఓడలు తయారు చేయడం. ఇవన్నీ కూడా సహజసిద్ధంగా పక్షులు మరియు చేపల యొక్క జీవన విధానాన్ని అధ్యయనం చేసి ఆవిష్కరణ చేశారనీ అన్నారు. నేటి విద్యార్థులు కూడా మన భారతీయ శాస్త్రవేత్తల జీవితాలను, వారి ఆవిష్కరణను ఆదర్శంగా తీసుకొని నిత్యము పరిసరాలను పరిశీలిస్తూ సహజ సిద్ధ పరిస్థితులను గమనిస్తూ తద్వారా శాస్త్రీయ విజ్ఞానాన్ని నేర్చుకొని భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని మంత్రి పేర్కొన్నారు. జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను మంత్రి అభినందించారు. ములుగు జిల్లాలో కూడా అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థులు మట్టిలో మాణిక్యాలుగా ఉన్నారని, అటువంటి మాణిక్యాలను వెలికి తీసే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సైన్సు, గణితములను ఇష్టపడి చదివినవారు తమ సృజనతో నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలకు త్వరగా పరిష్కారం చూపగలగుతారన్నారు. సమస్య కు పరిష్కారం చూపడం, ఆలోచన చేయడానికి సైన్స్, గణితము ఎంతగానో దోహదపడతాయన్నారు. ఇక్కడ ఏర్పాటుచేసిన జిల్లా వైజ్ఞానిక సదస్సు లో భాగస్వాములైన విద్యార్థులు భావిశాస్త్రవేత్తలుగా ఎదగేలా ప్రతిభ చాటాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో మన జిల్లా ఖ్యాతిని పెంచాలని సూచించారు. ఈ బాల వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్స్పైర్ మనక్ ప్రదర్శన ను జిల్లా నలుమూలల నుండి 500 మంది విద్యార్థులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాసులు, స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ ఏ వెంకటేశ్వర్లు, జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు వివిధ సంఘాల జిల్లా బాధ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల వివరాలు పకడ్బందీగా సేకరించాలి

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

### పకడ్బందీగా గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించిన మంత్రి పొంగులేటి


మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్11,మేజర్ న్యూస్(సూర్య): ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల వివరాలు పకడ్బందీగా సేకరించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం హైదరాబాద్ లోనీ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్ రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నాంపల్లి నుండి చైర్మన్ బుర్ర వెంకటేశం,సభ్యులుతో కలిసి రాష్ట్రం లోని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు సంబధిత శాఖల అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, గ్రూప్ 2, పరీక్షల నిర్వహణ, అన్ని వసతి గృహాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.మహబూబాబాద్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన నేపథ్యంలో మనం చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ డిసెంబర్ 9 వరకు ఘనంగా నిర్వహించిన వేడుకలకు మరియు సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా పూర్తి చేసిన నందులకు జిల్లా కలెక్టర్లను, అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. డిసెంబర్ 5న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల యాప్ ప్రారంభించుకున్నామని అన్నారు.ప్రజాపాలన ద్వారా మనకు సుమారు 80 లక్షల వరకు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు వచ్చాయని, ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా 80 లక్షల దరఖాస్తులకు సంబంధించి సంపూర్ణ వివరాలు డిసెంబర్ నెలాఖరు లోపు సేకరించాలని, ప్రతి 500 ఇండ్ల దరఖాస్తుల సర్వే కోసం ఒక సర్వేయర్ ను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. పంచాయతీలలో ,మున్సిపాలిటీలలో ,కార్పొరేషన్లలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను నియమించామని, వీరిని సమన్వయం చేసుకుంటూ వివరాల సేకరణ జరగాలని, షెడ్యూల్ ముందస్తుగానే ఇందిరమ్మ కమిటీల ద్వారా ప్రజలకు తెలియజేయాలని మంత్రి సూచించారు.ప్రస్తుతం మనం ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సేకరించే డేటా రాబోయే 4 సంవత్సరాలు ఉపయోగ పడుతుందని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని పక్కాగా వివరాల సేకరణ ఉండాలని అన్నారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ప్రజా పాలన ద్వారా సేకరించిన దరఖాస్తు లలో ఇందిరమ్మ ఇండ్ల కింద ప్రభుత్వానికి 80 లక్షల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సర్వేయర్ ద్వారా ఇంటింటికి తిరుగుతూ క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టడం జరుగుతుందని అన్నారు. జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు, ప్రతి 500 ఇండ్ల దరఖాస్తులు సర్వే కొసం ఒక సర్వేయర్ చొప్పున సర్వే చేసేందుకు అవసరమైన సిబ్బంది గుర్తించి వారికి శిక్షణ కార్యక్రమం 2 రొజులలో పూర్తి చేయాలని అన్నారు. సర్వే కోసం నగరంలోని వార్డు అధికారులు, బిల్ కలెక్టర్, జూనియర్ అసిస్టెంట్, రూరల్ ప్రాంతాల్లో గ్రామస్థాయి సిబ్బంది సర్వేయర్ లుగా నియమించాలని అన్నారు.ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కొసం దరఖాస్తు చేసుకున్న ప్రజలకు యాప్ ద్వారా సిబ్బంది వివరాల సేకరణకు వస్తున్నారని ముందస్తు సమాచారం అందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం నూతన దరఖాస్తులు తీసుకోవడానికి వీలు లేదని, పాత దరఖాస్తుల పరిశీలన కొసం మాత్రమే సర్వే చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. ప్రతి సర్వేయర్ రొజుకు 20 ఇండ్ల దరఖాస్తుల సర్వే పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలల్లో వంట గది నిర్వహణ, పిల్లలకు అందించాల్సిన నాణ్యమైన ఆహారం తదితర అంశాలపై స్టాఫ్ కు అవగాహన కల్పించాలని అన్నారు. డైట్ చార్జీల పెంపు




కార్యక్రమంలో మంత్రులు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు పోలీసు ఉన్నతాధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు ఉన్నతాధికారులు పాల్గొనేలా చూడాలని సీఎస్ తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం మాట్లాడుతూ గ్రూప్ 1 గ్రూప్ 3 పరీక్షలను విజయవంతంగా నిర్వహించామని, ఈ సంవత్సరం చివరగా గ్రూప్ 2 పరీక్షలను డిసెంబర్ 15,16వ తేదీలలో 2 సెషన్స్ లలో జరుగుతాయని అన్నారు. గ్రూప్ 2 పరీక్షలలో అభ్యర్థులకు ప్రత్యేకంగా ఓఎంఆర్ షీట్ అందించడం జరుగుతుందని అన్నారు. గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ సంబంధించి చేసిన ఏర్పాట్లను, పాటించాల్సిన నియమాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రతి పరీక్ష చాలా కీలకమని, ఎక్కడ ఎటువంటి చిన్న పొరపాటు జరగకుండా పకడ్బందీగా పరీక్షను నిర్వహించాలని చైర్మన్ కలెక్టర్లను కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ, కె. వీరబ్రహ్మాచారి తొర్రూరు మహబూబాబాద్ ఆర్డీవోలు గణేష్, కృష్ణవేణి, జడ్పీ సీఈవో పురుషోత్తం, సీపీఓ సుబ్బారావు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, డిఈఓ ఏ.రవీందర్ రెడ్డి, హౌజింగ్ డిఈ రాజయ్య ,మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ సైదనాయక్, డిపిఓ హరిప్రసాద్, గ్రూపు 2, పరీక్షల ఆర్సిఓ డాక్టర్ బలరామ్ నాయక్, ఈడిఎం పి.ప్రశాంత్, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటా




### -మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

### -కార్యకర్త కుటుంబానికి రెండు లక్షల బీమా చెక్ అందజేత

రాయపర్తి,డిసెంబర్ 11(మేజర్ న్యూస్ సూర్య): కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండల కేంద్రాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త ఎండి మన్సూర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా బుధవారం బిఆర్ఎస్ పార్టీ నుండి మంజురైన 2 లక్షల రూపాయల బీమా చెక్కును మృతుని భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం లోనే పార్టీ కార్యకర్తలను కాపాడుకోవడాలో బిఆర్ఎస్ పార్టీ ముందుంటుందని అన్నారు.ఇటీవలే దేవరుప్పుల లో నష్టపోయినా రైతుకు 5 లక్షలు, పాలకుర్తి లో చనిపోయిన శ్రీను కుటుంబానికి 3 లక్షలు ఇచ్చిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కంటికి రెప్పలా కాపాడుకుందాం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహా నాయక్, డి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మాజీ రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు ఉపాధ్యక్షుడు ఎం డి నయీమ్, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, ప్రధాన కార్యదర్శి చందు రాము, మండల నాయకులు పోగులకొండ వేణు,ఎండి అక్బర్,మచ్చ సత్యం, గుడ్ల గురునాథం తదితరులు పాల్గొన్నారు.

# మేడారం అభివృద్ధి పనులు ఆదివాసీలకు కేటాయించాలి

### గిరిజన అభ్యుదయ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ముద్దబోయిన రవి



తాడ్వాయి డిసెంబర్ 11మేజర్ న్యూస్ సూర్య: ప్రస్తుతం జరగబోయే మేడారం సమ్మక్క సారమ్మ మినీ జాతరలో చేపట్ట బోయే అభివృద్ధి పనులను ఆదివాసి గిరిజన నిరుద్యోగులకు కేటాయించాలని గిరిజన అభ్యుదయ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మద్యబోయిన రవి ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసి యువత నిరుద్యోగంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ప్రతి ఏడాది మేడారం జాతర అభివృద్ధి పనులు చేయుటకు ఆదివాసి గిరిజన సంఘాలకు ఇచ్చేవారని తెలిపారు. అయితే ఈ పనులు అన్నింటిని అధికారులు బడా కాంట్రాక్టర్లకు అప్పగించి ఆదివాసీలకు తీరని అన్యాయానికి గురి చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా మంత్రి సీతక్క చొరవ తీసుకొని మినీ మేడారం జాతర అభివృద్ధి పనులను నిరుద్యోగులైన గిరిజన యువతకు కేటాయించి ఆదుకోవాలని కోరారు.

# భీమ్ చిల్డ్రన్ హ్యాపీనెస్ సెంటర్ కు ఉస్మానియా యూనివర్సిటి ఆత్మీయ సన్మానం



తాడ్వాయి డిసెంబర్ 11మేజర్ న్యూస్ సూర్య: భీమ్ చిల్డ్రన్ హ్యాపీనెస్ సెంటర్ ను ఉస్మానియా యూనివర్సిటీ బి సి హెచ్ సి ఫౌండర్ అండ్ బృందాన్ని బుధవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కుమార్ మొగులారం అభినందించారు. బి సి హెచ్ సి స్కూల్ కాన్సెప్ట్ పై ఎడ్యుకేషనల్ మల్టీమీడియా రీసెర్చ్ సెంటర్ తీసిన డాక్యుమెంటరికీ అంతర్జాతీయ అవార్డును అందుకున్న నేపథ్యం లో..ఫౌండర్ ను వీసీ శాలువాలతో ఘనంగా సన్మానించారు. తీసుకు వెళ్లేందుకు శేష కషి చేయాలని ఆయన అన్నారు. హ్యాప్పినెస్ సెంటర్లో జరుగుతున్న విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు..మాకు ఎంతో ఇన్స్పిరేషన్ గా నిలిచిన ఈ ప్రోగ్రాం లో ఉస్మానియా జర్నలిజం డిపార్ట్మెంట్ మాజీ ప్రొఫెసర్ స్టెవెన్సన్, కే నరేందర్, ఈ ఎం ఆర్ సి డైరెక్టర్ రఘుపతి, నరేందర్,అసిస్టెంట్ ప్రొఫెసర్ రామస్వామి, బీసీ హెచ్ సి ఫౌండర్ ప్రెసిడెంట్ సంతోష్, కోఫౌండర్ శశిధర్,టీమ్ మెంబర్ శేఖర్ ఎసరం,వికాస్,ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



రాయపర్తి,డిసెంబర్11(మేజర్ న్యూస్ సూర్య): :మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు వడ్డే నర్సయ్య కుమారుడు వడ్డే సాంబరాజు,మొరిపిరాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరాఠి మహేష్ – శిరీష వివాహ వేడుకలో బుధవారం మాజీ మంత్రి పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మునావత నర్సింహ నాయక్,జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మాజీ రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఉపాధ్యక్షుడు ఎం డి నయీమ్, మాజీ సర్పంచ్ కంధికట్ల స్వామి, చేడుపాక కుమార్,చందు రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సాధనకై ఉద్యమాలు ఉదృతం చేస్తాం: సిపిఎం

ఏటూరునాగారం. డిసెంబర్ 11.మేజర్ న్యూస్ సూర్య: సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశం బండారి నరసింహులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి నూతనంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికైన ఎండి దావూద్ మాట్లాడుతూ ఈనెల 6, ఏడు తేదీలలో జరిగిన జిల్లా రెండవ మహాసభలను జయప్రదానికి ఆర్థికంగా. హార్థికంగా సహకరించిన ఉద్యోగులకు. రైతులకు. కార్మికులకు. వ్యవసాయ కూలీలకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి జయప్రదానికి కృషిచేసిన ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా,. యూట్యూబ్ ఛానల్స్, మిత్రులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతాంగ. కార్మికుల. ఉద్యోగుల సమస్యలు తెలుసుకొని ఇప్పటి వరకు ఏదైతే ఉద్యమాలు నిర్వహించారో అంతకు రెట్టింపు ఉత్సాహంతో సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి పది సంవత్సరాలు మన రాష్ట్రాన్ని వెనక్కి తీసుకువెళ్లారని బడ్జెట్లో మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా చేసి ఇప్పుడు ఫామ్ హౌస్ కు పరిమితమైయ్యాడని గత ప్రభుత్వ పాలకూల కు భిన్నంగా పరిపాలించాల్సిన




ప్రస్తుత ప్రభుత్వం అంతకుమించిన బొంతలాగా అయ్యిందని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ పాలన లాగా కాకుండా ఏదైతే ప్రజాపాలన అంటున్నారు అది చేసి నిరూపించుకోవాలిగాని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకొని అబ్బం గడుపుకోవద్దని హితవు పలికారు.ఏదైతే ఆరు గ్యారెంటీ లు అన్నారో అవి అమలు చేయాలని. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని. సన్నధాన్యం పేరుతో ముతక ధాన్యానికి బోనస్ ఇవ్వడం లేదని రైతుల పండించిన ప్రతి గింజలకు ప్రకటించాలని. రుణమాఫీ రెండు లక్షలకు అనేకసార్లు డెడ్లైన్లు పెట్టారు కానీ ఇంతవరకు అమలు పరచలేదని. ఈ ప్రాంతంలో రైతులు ఎక్కువగా మిర్చి .వరి పండిస్తుంటారని మిర్చి ధర లేనప్పుడు దాచి పెట్టుకోవడానికి గుంటూరు, వరంగల్, ఖమ్మం లాంటి సుదూర ప్రాంతాలకు తీసుకు వెళ్లాల్సి వస్తుందని సీతా గిడ్డంగులు ఏర్పాటుచేసి మిర్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి చిటమట రమేష్. మండల కమిటీ సభ్యులు ఎండి యాకూబ్. బోట కృష్ణ .జాగటి రవితేజ. బాలోజీ రమేష్ లు పాల్గొన్నారు,

# మోహన్ బాబును అరెస్టు చేయాలని నిరసన

వెంకటాపురం నూగూరు డిసెంబర్ 11 సూర్య మేజర్ మెస్ : జర్నలిస్టుపై దాడి చేసిన సినీ నటుడు మోహన్ బాబును అరెస్టు చేయాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో జర్నలిస్టు ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హైదరాబాద్ జల్ పల్లి లోని మోహన్ బాబు ఇంటి వద్ద న్యూస్ కవరేజీకి వెళ్లిన జర్నలిస్టులపై మోహన్ బాబు దాడి చేయడాన్ని తాము ఖం డిస్తున్నా మన్నారు. మోహన్ బాబును తక్షణమే అరెస్ట్ చేయాలని, జర్నలిస్టులకు





వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. ర్యాలీ నిర్వహించి స్థానిక తహసిల్దార్ కు వెంకటాపురం సిఐ బండారి కుమార్ ఫిర్యాదును అందజేశారు ఈ కార్యక్రమంలో బాచినేని ప్రవీణ్ , సంతోష్ కుమార్ ,చారి, రాజేంద్రప్రసాద్, రాంబాబు రవి, తిప్పనపల్లి రాంబాబు, వికాస్ చంటి శుద్ధపల్లి సత్యానా రాయణ, సాంబ, అశోక్, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





# శాస్త్రీయ పద్ధతిలో గొర్రెల పెంపకం పై శిక్షణ కార్యక్రమం

**వ్యవసాయం తో గొర్రెల పెంపకం కూడ రైతులు చేపట్టాలి**

**గొర్రెల పెంపకం తో అధిక లాభాలు పొందవచ్చు**

**గొర్రెల పెంపకం పై పలువురు శాస్త్రవేత్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు**

వరంగల్ ప్రతినిధి డిసెంబర్11 మేజర్ న్యూస్(సూర్య): కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు వారి ఆధ్వర్యంలో కేంద్ర మాంస పరిశోధన సంస్థ వారి సౌజన్యంతో శాస్త్రీయ పద్ధతిలో గొర్రెల పెంపకం పై శిక్షణ కార్యక్రమం మరియు రైతు మేళా ను కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ రాజన్న, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ముఖ్య అతిథులతో కలిసి కృషి విజ్ఞాన కేంద్రం వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ బసవరెడ్డి ప్రిన్సిపల్ సైంటిస్ట్, ఎన్ఎమ్ఆర్ఐ, పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్,ప్రొఫెసర్ అండ్ హెడ్ లైవ్ స్టాక్ ప్రొడక్షన్ డిపార్టుమెంటు డాక్టర్ మహేందర్,వరంగల్ జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ బాలకృష్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగా గొర్రెలపెంపకం పై రూపొందించిన పుస్తకం ఆవిష్కరణ చేశారు.డాక్టర్ బాస్వరెడ్డి మాట్లాడుతూ గొర్రెల మాంసానికి డిమాండ్ ఎక్కువ ఉన్నందువలన రైతులు గొర్రెల పెంపకం పై దృష్టి సారించాలని కోరారు.ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా రైతులను కోరారు.సాంద్రపద్ధతిలో గొర్రెల పెంపకం వాణిజ్య పరంగ చేపట్టాలి అని తెలియజేశారు.డాక్టర్ కిషన్ విస్తరణ సంచాలకులు మాట్లాడుతూ రైతులకు గొర్రెల పెంపకంలో శాస్త్రీయ పద్ధతిలో సరైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక లాభాలు



పొందవచ్చని సూచించారు.డాక్టర్ మహేందర్ మాట్లాడుతూ రైతులు కేవలం వ్యవసాయమే కాకుండా అధిక లాభం పొందడం కొరకై వ్యవసాయంతో పాటు గొర్రెల పెంపకం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని సూచించారు.డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ పాడి పశువులతోపాటు జీవాల పెంపకం రైతులు అవలంబించాలని అదేవిధంగా బ్యాంకు యొక్క రుణాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.నేషనల్ లైవ్స్టాక్ మిషన్ ద్వారా గొర్రెల లోన్ ఎలా పొందవచ్చు అనే విషయాల ను వివరించారు.దానికి ముందు ఈ కార్యక్రమంలో డాక్టర్ అమరేశ్వరి గొర్రెలను ఎంపిక చేసుకోవడంలో తీసుకోవాల్సిన మెలకువల గురించి రైతులకు శిక్షణ ఇచ్చారు. డాక్టర్ విజయ్ భాస్కర్ గొర్రెలలో పోషణ యాజమాన్యం గురించి వివిధ దశలలో గొర్రెలకు ఎటువంటి మేత పెట్టుకోవాలి అనే విషయాల ను రైతులతో చర్చించారు.డాక్టర్ సాయి కిరణ్ మాట్లాడుతూ గొర్రెల పెంపకంలో గృహ వసతి యొక్క ప్రాముఖ్యత శాస్త్రీయ పద్ధతిలో పాకలను ఎలా నిర్మించుకోవాలో సూచించారు. డాక్టర్ శశాంక్ గొర్రెలలో వచ్చే వివిధ వ్యాధులు,వాటి యొక్క నివారణ గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది.డాక్టర్ సౌమ్య గొర్రెల పెంపకంకు ఉపయోగపడే పశుగ్రాసాలు పెంచే పద్ధతులను తెలియజేశారు.డాక్టర్ వెంకట్ రాజు గొర్రెల కు సంబంధించిన కేంద్ర మరియు రాష్ట్ర పథకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ, డాక్టర్ విజయలక్ష్మి,డాక్టర్ పార్థసారతి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.




## బీసీ బహుజన సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా అల్లేపు శ్యామ్ సుందర్



గీసుగొండ (సంగెం)డిసెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సంగెం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన అల్లేపు శ్యామ్ సుందర్ ని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు .బీసీలకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా చేస్తున్న పోరాటాలలో చురుకుగా తమ కుల సంఘంలో బీసీ కుల సంఘాలలో ఉన్న వారిని కులాలకు అతీతంగా చైతన్య పరుస్తూ హక్కుల సాధన కొరకు తన వంతు కృషి చేస్తున్న అల్లేపు శ్యామ్ సుందర్ ని గుర్తిస్తూ,ఈ పదవిలో అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా అల్లేపు శ్యామ్ సుందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ కి,తెలంగాణ కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆకారపు మోహన్,తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్,తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లపు సమ్మయ్య లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## మీడియా ప్రతినిధి పైన జరిగిన దాడిని ఖండించిన ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి



వెంకటాపురం నూగూరు డిసెంబర్ 11 సూర్య మేజర్ న్యూస్ :సినీ నటుడు మోహన్ బాబు టీవీ 9 ప్రతినిధి పైన చేసిన దాడి రాజ్యాంగ విరుద్ధం అని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి అన్నారు. బుధ వారం ఆయన పత్రికా ప్రకటన ద్వారా మీడియా ప్రతినిధి రంజిత్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖం డించారు. దేశంలో మీడియా పైన దాడులు తీవ్రం అవుతున్నాయని అన్నారు. మీడియా పైన దాడిని పౌరుల భావ ప్రకటన స్వేచ్ఛ పైన జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. మీడియా పై ఆధార పడి అంచలంచలుగా ఎదిగిన సినీ నటుడు మోహన్ బాబు ఈ విధంగా వ్యవహరించడం తల్లి పాలు త్రాగి రొమ్ము గుద్దినట్టే అన్నారు. మీడియా కు ఆదివాసీ నవనిర్మాణ సేన అండగా ఉంటుందని పేర్కొన్నారు. దీన్ని ప్రతి పౌరుడు ఖండించాలని ప్రజలను కోరినారు. ప్రజలకు పాలకులకు వారధిగా ఉండే మీడియాకు భద్రత అవసరం అన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం పై

# ఊర పందుల స్వైర విహారం



### ఇబ్బంది పడుతున్న రైతులు

కాటారం, డిసెంబర్ 11, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం దామరకుంట గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బ పల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రంలో ఊర పందుల స్వర విహారం చేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా గుంపులు గుంపులుగా వచ్చి వడ్లను తినడం, ధాన్యపురాసులను చిందరవందర చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొను గోలు కేంద్ర నిర్వాహకులు అలసత్వం వహించడంతో రోజులు గడుస్తున్న ధాన్యాన్ని కాపాడుకోలేక తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారు. ఆరుకాలం కష్టించిన పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో పోసి పశువులు, పందుల నుండి కాపాడుకోలేకపోతున్నామని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని అధికారులను వేడుకుంటున్నారు. ముందే అడవి ప్రాంతం ఉండే జంతువులన్నీ కూడా రైతులపై నష్టపరుస్తూ హంగామా చేస్తున్నవి పొలంపై ఉండగానే అనేక ఇబ్బందులకు గురై వరి పొలాన్ని కోసిన తర్వాత కళ్ళముందే ఇంత నష్టం జరుగుతా ఉంటే రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు.

నాటు పెట్టిన మొదటి నుంచి ఖర్చులు పెట్టి శ్రమను వెచ్చించి చేతికి వచ్చినంక ఇంత నష్టం జరుగుతా ఉంటే ఎవరికి ఎవరికి చెప్పుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని పెంపుకదారులతో మాట్లాడి పందులు తిరగకుండా చర్యలు తీసుకోవాలని రైతులు ఆత్మకూరి స్వామి యాదవ్, బండం రాజు, కొడారి శేఖర్, రామ్ శెట్టి రామన్న, బండం చంద్రశేఖర్ రెడ్డి, మల్లేష్ తదితరులు తెలిపారు.

### పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

కాటారం, డిసెంబర్ 11, మేజర్ సూర్య న్యూస్: కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలోని కాటారం గ్రామానికి చెందిన బేడీక బానయ్య ఫోన్ ఎక్కడ పడిపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఫోను గుర్తించి బుధవారం బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై అభినవ్ మాట్లాడుతూ ఎవరైనా వారి ఫోను పోగొట్టుకున్న దొంగతనానికి గురైన అట్టి ఫోన్ వివరాలను సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలన్నారు. దీని ద్వారా ఫోన్ పొందే అవకాశం ఉంటుందని. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరికైనా మొబైల్ ఫోన్లు, అనుమానిత వస్తువులు ఇతర విలువైన వస్తువులు దొరికితే సమీపం పోలీస్ స్టేషన్లో అప్పగించాలన్నారు. అంతేకానీ అలాంటి వస్తువులను తమ దగ్గర ఉండడం నేరమని ఎస్సై అభినవ్ తెలిపారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లక్ష్మి రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ క్రీడలు

### క్రీడల్లో రాణిస్తే విద్యార్థులకు యువకులకు ఉద్యోగుల భవిష్యత్తు

### విజయవంతంగా కొనసాగుతున్న క్రీడలు

### జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు గౌడ్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య: గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు యువత లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ క్రీడలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్ర రఘుగౌడ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 241 గ్రామపంచాయతీలలో గ్రామస్థాయి కబడ్డీ కోకో వాలీబాల్ ఫుట్ బాల్ యోగ అథ్లెటిక్స్ లలో క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందని ఇందులో గెలుపొందిన టీమ్ లు క్రీడాకారులు 10వ తేది నుండి 12 వరకు జరిగే 13 మండలాలు భూపాలపల్లి మున్సిపల్ స్థాయిలో జరిగే మండల స్థాయి పోటీల్లో పాల్గొంటారని రఘు తెలిపారు. అదేవిధంగా మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు టీమ్ లు ఈనెల 16వ తేదీ నుండి 21వ తేదీ వరకు నిర్వహించే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొం టారని మండల స్థాయిలో నిర్వహించిన ఆరు క్రీడల కి గాను జిల్లా స్థాయిలో అద నంగా 14 క్రీడలను జిల్లా స్థాయిలో నిర్వహిం చబడు తుందని జిల్లాస్థాయిలో నిర్వ హించే క్రీడలు బ్యాడ్మింటన్ బేస్బాల్, నెట్ బాల్ ఫుట్బాల్ రెజ్లింగ్ బాక్సింగ్ జూడో ఉశు, సైక్లింగ్, ఇతర క్రీడలు నిర్వహించబడతాయని



ఆయన అన్నారు 27 నుండి జనవరి 2వ తేదీ వరకు నిర్వహించే రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో జిల్లాస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు, టీమ్ లు పాల్గొంటాయని రఘు తెలిపారు..

## జర్నలిస్టుల పై దాడి హేయమైన చర్య

### టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా కమిటీ

### అధ్యక్ష, కార్యదర్శులు సతీష్, శ్యామ్




భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర రాజధాని హైదరాబా దులో సినీ నటుడు మంచు మోహన్ బాబు ఇంటి వద్ద చోటు చేసుకున్న ఘటన పై కవరేజ్ కోసం ఉదయం్టరి5 జర్నలిస్ట్ , రాత్రి ్టరి 9 జర్నలిస్టుల పై మైక్ లాక్కుని మోహన్ బాబు దాడి చేసి కొట్టడం హేయమైన చర్యాని టీయూడబ్ల్యూజే ,ఐజేయు భూపాలపల్లి జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు క్యాతం సతీశ్, సామంతుల శ్యామ్ ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోహన్ బాబు మీడియా స్వేచ్ఛకు భంగం కలిగేలా విధంగా వ్యవహరించడం తోపాటు జర్నలిస్టు పై దాడి చేయడం హేయమైన చర్యాని, మోహన్ బాబు పై కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

### మోహన్ బాబు చేసిన దాడిని ఖండిస్తున్నాం

### వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు సాంబశివరావు



మంగపేట డిశంబర్11, సూర్య (మేజర్ న్యూస్): సినీ నటుడు మంచు మోహన్ బాబు మీడియా పై చేసిన దాడిని తీవ్రంగా కండిస్తున్నామని మంగపేట వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు కటుకూరి సాంబశివరావు మండిపడ్డారు. మీడియా పై దాడి చేసిన మోహన్ బాబు పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జర్నలిస్ట్ లకు ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలి డిమాండ్ చేశారు. మీడియా ప్రతినిధులపై దుర్భాషలాడుతూ దాడి చేయడం సరికాదన్నారు. కార్యక్రమం లో మీడియా ప్రతినిధులు జానపట్ల జయరాజు, చెట్టుపల్లి స్నేహ కుమార్, పోలూరి సంతోష్, పొలసాని శ్రీనివాస్ రెడ్డి, ఉగ్గమల్ల గణేష్, ఈసం సురేందర్, మైప శంకర్, హజారుద్దీన్, బోడ ప్రవీణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామపంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాల పంపిణీ



జఫర్ గడ్, డిసెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య: బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పల్లెపాటి రజిత జయపాల్ రెడ్డి చిన్న కుమార్తె డాక్టర్ అశ్విని -జీవన్ రెడ్డి వివాహ సందర్భంగా సహృదయంతో గ్రామపంచాయతీ కార్మికులకు నూతన వస్త్రాలను బహుకరించడం జరిగింది. కావున వారికి మా గ్రామ పంచాయతీ సిబ్బంది తరపున ధన్యవాదములు తెలిపారు.

# నియోజకవర్గంలో మంత్రుల పర్యటన



## హెలీప్యాడ్ నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే జి ఎస్ ఆర్

రేగొండ,డిసెంబర్ 11,మేజర్ న్యూస్ (సూర్య): భూపాలపల్లి నియోజకవర్గంలో మంత్రుల పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ నిర్మాణానికి ఎంఎల్ఏ జిఎస్ఆర్ స్థల పరిశీలన చేశారు. ఈ నెల 14వ తేదిన మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ పర్యటన నేపథ్యంలో బుధవారం సాయంత్రం రేగొండ మండలం రామన్నగూడెం క్రాస్ రోడ్డు వద్ద హెలీప్యాడ్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. మంత్రుల పర్యటన సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు సక్రమంగా జరిగేట్లు చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ, పోలీసు అధికారులు పలు సూచనలు చేశారు. హెలీప్యాడ్ నిర్మాణ పనులను బుదవారం రాత్రి నుండే ప్రారంభించాలని సూచించారు.గురువారం రాత్రి వరకు నిర్మాణ పనులు పూర్తి చేయాలని, అందుకు స్థానిక నాయకుల సహకారం తీసుకోవాలని అక్కడున్న అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ డీఈ గౌస్ పాషా, చిట్యాల సిఐ మల్లేష్, రేగొండ ఎస్సై సందీప్ కుమార్, కాంగ్రెస్



నాయకులు గడ్డం వెంకటస్వామి, ఎండి సాబీర్ అలీ, పున్నం రవి,పట్టేం శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

### సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా జేఏసీ ఉపాధ్యక్షురాలు పులి సుమ

తాడ్వాయి డిసెంబర్ 11మేజర్ న్యూస్ సూర్య: సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా జేఏసీ ఉపాధ్యక్షురాలు పులి సుమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆమె మండల కేంద్రంలో ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ విద్యాశాఖలోని వివిధ విభాగాలలో గత 20 ఏళ్ల నుంచి విదులు నిర్వర్తిస్తున్న, కాంట్రాక్ట్ ఉద్యోగులకు రెగ్యులర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. లేనియెడల సుప్రీం కోర్ట్ ఉత్తర్వుల మేరకు సమాన పనికి సమాన వేతనం అందించాలని అన్నారు. ప్రస్తుతం గత రెండు రోజుల నుంచి నిరువదిగా సమ్మె చేస్తున్నామని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని అన్నారు. లేనియెడల తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు నిరాహార  దీక్షలు కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఆమె వెంట తాడువాయి మండలం ఎం ఆర్ సి సిబ్బంది సిఆర్పిలు, కేజీబీవీ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులున్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### ఎస్ఐ బానోత్ రా ఈమ్ చరణ్

జఫర్ గడ్, డిసెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య: డిసెంబర్ 14న జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అన్ని కోర్టు ప్రాణంగాల్లో నిర్వహించే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజి తో పరిష్కరించదగిన సమస్యలను ఇరువర్గాలు కక్షిదారులు ఆమోదయోగ్యమైన అన్ని రకాల రాజీ పడదగిన సివిల్, క్రిమినల్, భూతగాదాలు పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.


# ధాన్యం అంత దళారుల పాలు కొనుగోలు కేంద్రాల్లో అన్న ధాత గోస

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన కొనుగోలు లేదు

### తక్కువకు అమ్ముకుంటున్న అన్నదాతలు

వెంకటాపురం నూగూరు డిసెంబర్ 11 సూర్య మేజర్ న్యూస్ : వెంకటాపురం మండలంలో ఆరు గాలం శ్రమించి పండించిన పంట అమ్ముకోవడానికి రైతులకు గోస తప్పడం లేదు. రోజుల తరబడి రైతులు ధాన్యం రాశులతో కొనుగోలు కేంద్రాల్లోనే పడి గాపులు కాస్తున్నారు. అకాల వర్షాలకు వారద నీటితో ధాన్యం తడవడం, అరబెట్టుకుంటూ అనేక వ్య య ప్రయాసలు పడుతున్నారు. మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు కానీ కొనుడు మాత్రం మరిచారు..గ్రామానికో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తం. రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు చేస్తం' అని ప్రభుత్వం గొప్పలు చెప్పినా.. ఆచరణలో మాత్రం పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉన్నది మండల సొసైటీ ఆధ్వర్యంలో 6కేంద్రాలను తెరవాలని లక్ష్యంగా పెట్టుకొని, జిల్లా కలక్టర్, అదనపు కలక్టర్, మండల స్థాయి ప్రజా ప్రతినిధులు ఈ కేంద్రాలను ప్రారంభించినా.. ఇంకా ఎక్కడా కొనుగోళ్లు మొదలు కానేలేదు.

ఈ పరిస్థితుల్లో రైతులు ధాన్యం అమ్ముకునేందుకు దళారులు, వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఓ వైపు వర్షం పడుతుండడం, మరోవైపు కేంద్రాల్లో కొనకపోవడంతో తక్కువ ధరలకే అమ్ముకుంటున్నారు. అయితే అకాల వర్షాల కారణంగా తేమ శాతం అధికంగా ఉందని, కేంద్రాల్లో కొనుగోళ్లు జరపాలంటే మరో వారమైనా పడుతుందని, రైస్ మిల్లులకు ధాన్యం కొనుగోలు అలర్ట్ మెంట్ ఇవ్వలేదని, గన్ని సంచుల కొరత ఉందని అధికారులు చెబుతుండగా, ఆ మాత్రం దానికి ఇప్పుడే కొన్నట్టు కేంద్రాలను ప్రారంభించుడెందుకని రైతులు ప్రశ్నిస్తున్నారు తక్కోవ ధరకు దళారులకు దాదాపు ఇలాంటే పరిస్థితి ఉండగా, కల్లాల వద్దనే దళారులు, వ్యాపారులు తక్కువ ధరకే అమ్ముకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ యేడాదికి కనీస మద్దతు ధర ఏ గ్రేడ్కు 2,320, సాధారణ రకానికి 2,300 నిర్ణయించింది కానీ, దళారులు మద్దతు ధరకు మంగళం పాడుతున్నారు. క్వింటాల్కు 1,800 నుంచి 1900 మాత్రమే చెల్లిస్తున్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి కనిపిస్తున్నది.నిర్ణీత ధాన్యం పరిమాణానికి అనుగుణంగా బ్యాంకుల్లో ఆస్తులు తాకట్టుపెట్టి.. బ్యాంకు గ్యారెంటీ పత్రాలు తీసుకొని, పౌరసరఫరాల



సంస్థకు అప్పగించిన రైస్ మిల్లర్లకే ఇకపై ధాన్యం కేటాయించాలని నిర్ణయించింది. దీనితో పాటు కొనుగోలు కు అనుగుణంగా కొనుగోలు రేటు పై 10శాతం డిపాజిట్ ను రైస్ మిల్లర్లు పెట్టాలని నిబంధన కూడా అమలు చేయలననీ ప్రభుత్వం ఆలోచన ఉండడం, మరో వైపు కొనుగోలు కేంద్రాలకు గన్నే సంచుల కొరత, సి ఎమ్మార్ నిర్ణత గడువు లో పూర్తి చేయక పోవడం తదితర అంశాలు కూడా కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కాలేదని అంటున్నారు మిల్లర్లతో ఒప్పందం లేదు ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వం చెప్పే మాటలకు, చేసే పనులకు పొంతన ఉండడం లేదు. ఓవైపు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు అధికారులు, మంత్రులు చెబుతుంటే క్షేత్రస్థాయిలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉంది. ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలుకు పూర్తి స్థాయిలో పాలసీనే విడుదల చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నది. ఇక కొనుగోలు చేసిన ధాన్యాన్ని దించుకునేందుకు మిల్లర్లతో సివిల్ సైప్లై ఒప్పందం చేసుకోవాలి. కానీ ఇప్పటివరకు ఒప్పందం జరగలేదు. యంత్ర పరికరాలు, సంచులు, టార్పాలిన్ల పరిస్థితి తెలిసిందే. ఎలాంటి ఏర్పాట్లు చేయకుండానే ప్రభుత్వం కొనుగోళ్లపై హడావిడి ప్రకటనలు చేస్తుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందుకున్న దారం కుమారస్వామి

**తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలోజీవిత సాఫల్య పురస్కారం**





తొర్రూరు డిసెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య)డాక్టర్ దారం కుమారస్వామి వి ఆర్ ఎం ఎస్ వాలంటరీ సర్వీస్ అధ్యక్షులు మానుకోట జిల్లా పర్యావరణ సంయోజక్. శ్రీ గోపాల గోవర్ధన గోసేమ్ రక్షణ శాల అధ్యక్షులు. తొర్రూరు వెంకటరమణ మెడికల్ స్టోర్స్ అధినేత.బుధవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో వయోధికుల సంక్షేమం, వృద్ధాశ్రమాలు, అనాధాశ్రమాల నిర్వహణ, పర్యావరణం రక్షణ, అన్నదానము, వస్త్ర దానము, గో సేవలు, బీదలకు ఆర్థిక సహాయం, అనాథ పిల్లలను ఆదరించడం, సమాజంలో నెలకొన్న మూఢనమ్మకాలను తొలగిస్తూ వ్యాధుల గురించి అవగాహన కల్పిస్తూ ఆధ్యాత్మిక భావనలు పెంపొందిస్తూ...అనేక సామాజిక సేవా కార్యక్రమాలు గత 38 సంవత్సరాలుగా చేసినందుకు గాను జీవిత సాఫల్య పురస్కారం అందుకున్నారు.డైరెక్టర్ అండ్ స్టేట్ కమిషనర్ డిపార్ట్మెంట్ ఫర్ సీనియర్ సిటిజన్స్ శ్రీమతి బి శైలజ తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు పి నరసింహారావు చేతులమీదుగా.అందుకున్నారు.

### నూతన వధూవరులకు ఆశీర్వాదము

**- బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్**



దేవరుప్పుల డిసెంబర్ 11 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని ధరవత్ తండా గ్రామ పరిధి గొప్య నాయక్ తండాకు చెందిన దారావత్ సాలమ్మ - శంకర్ నాయక్ దంపతుల కూతురు వివాహం బుధవారం మండల కేంద్రంలోని అక్షర గార్డెన్స్ లో జరుగగా ఆ వివాహ మహోత్సవానికి బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నాయకుపు శేఖర్ గౌడ్ చంద్రగిరి సంపత్ గౌడ్ దేవా నాయక్ జగన్ నాయక్ కారుపోతుల సత్తయ్య తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చెయ్యకపోతే ప్రజా ఆగ్రహానికి గురికావడం ఖాయం

**ప్రజా సమస్యల అధ్యయనం కోసం ఇంటింటా సిపిఎంకార్యక్రమం**

**సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్**



తొర్రూరు డిసెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య)కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం తొరూర్ మండలం ఖానాపురం గ్రామంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా తొర్రూర్ మండల కమిటి ఆధ్వర్యంలో సమస్యల అధ్యయనం కోసం ఇంటింటా సిపిఎం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొల్లం అశోక్ మాట్లాడుతూ, స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయినా అధికారంలోకి వస్తున్న పాలకవర్గాలు పేదరిక నిర్మూలన మా ఎజెండా, మేము అధికారంలోకొస్తే మీ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల మీద అధ్యయనం కోసం ఇంటింటికి సిపిఎం అని నినాదంతో ప్రజల దగ్గరికి వెళ్లి సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారం దిశగా సమస్యలను ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్ళి, ప్రభుత్వాల మెదలు వంచి సమస్యలను పరిష్కరించేలా ప్రయత్నం చేస్తామని వారి సందర్భంగా అన్నారు.ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని, వాటిని అమలు చేయడంలో అలసత్వం చూపిస్తున్నాయని, వాటితో వెంటనే అమలుపరచకపోతే ప్రభుత్వాలు ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని వారు ఈ సందర్భంగా అన్నారు. 57సం. దాటినా వాళ్లకు పింఛన్ ఇస్తానని చెప్పినా కెసిఆర్ ప్రభుత్వం వాటిని అమలు చేయకపోవడం వల్లే పాలయ్యారని వారు అన్నారు. గ్రామంలో అన్ని బజార్లకు కరెంటు స్తంభాలు లేక వీధి దీపాలు రావడంలేదని, కొత్త పెన్షన్లు అమలు కావడం లేదు, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారి సందర్భంగా గుర్తు చేశారు. రైతు భరోసా పథకం ద్వారా పెంచి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం సంవత్సర కాలంగా అమలు చేయలేదని, రెండు లక్షల రూపాయల రుణమాఫీ పూర్తిస్థాయిలో కాలేదని రైతులు ఆగ్రహంతో ఉన్నారని వారు అన్నారు. గ్రామంలో సిసి రోడ్లు ఉన్నాయి తప్ప, సైడ్ డ్రైనేజీలు లేకపోవడం వల్ల బజార్లు బురదమయంగా ఉన్నాయని, వర్షాకాలం వస్తే ఇబ్బందిగా ఉందని ప్రజలు ఈ సర్వే సందర్భంగా సర్వే బృందం దృష్టికి తీసుకువచ్చారు. కావున కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీటిని వెంటనే అమలు చేయాలని లేనియెడల ఈ సమస్యలు ఉన్న ప్రజలందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారుఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ తొరూర్ మండల కార్యదర్శి ఎండి యాకుబ్, మండల నాయకులు బొల్లం మమత కొమ్మనబోయిన యాకయ్య దొమ్మటి సోమయ్య, ఎండి మై పాషా, ధరావత్ ప్రవీణ్, సాంబయ్య, శ్రీను, వెంకన్న, గ్రామ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై,బెల్ట్ పంపిణీ



**- ప్రవేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలు**

మరిపెడ,డిసెంబర్ 11,మేజర్ న్యూస్(సూర్య):విద్యార్థులకు స్ఫూర్తి ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో తెలుగు సమితి నెబ్రాస్కా యూఎస్ఏ సహకారంతో మరిపెడ మండలం చిల్లంచర్ల ప్రాథమిక పాఠశాలలో 60 మంది విద్యార్థులకు బుధవారం టై, బెల్టులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.సంపతయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విద్యార్థులకు సహకారం అందిస్తూ వారి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సంస్థ సేవలు అభినందనీయమని కొనియాడారు.అనంతరం సొసైటీ ప్రధాన కార్యదర్శి చిల్లంచర్ల గ్రామ వాసులు మేకల కృష్ణయ్య విద్యార్థులకు టై,బెల్టు అందించి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు విద్యాపరంగా ముందుకు వెళ్లే విధంగా సహకారం అందించడానికి కృషి చేస్తున్నానని తెలిపారు ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉండే విధంగా కృషి చేస్తామని అందులో భాగంగానే గత రెండు సంవత్సరాలు నుండి జిల్లాలో అనేక పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పరీక్ష సామాగ్రి వివిధ పోటీ పరీక్షలకు అవసరమయ్యే స్టడీ మెటీరియల్ టైప్ కొన్ని పాఠశాలలో ఏకరూప టీషర్టు స్పోర్ట్స్ డ్రెస్సులు అందిస్తున్నామని తెలిపారు.

వీటితోపాటు వివిధ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు సులభంగా ప్రిపేర్ అవడానికి మెటీరియల్ వారి కెరియర్ కు గైడెన్స్ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో సంస్థ కార్యక్రమాలు మరింత విస్తృత పరుస్తామని తెలిపారు.ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులు సొసైటీ అందిస్తున్న సేవలను వినియోగించుకొని బాగా చదువుకొని ప్రయోజకులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు బెల్లంకొండ యాకయ్య,పాఠశాల ఉపాధ్యాయులు ఎం.శ్రీశైలం, జె.నరహరి.ఏ.వెంకటరెడ్డి, సిహెచ్.సంతోషిని, పి.సుధా లావణ్య,గ్రామస్తులు సాధు సుధాకర్ రెడ్డి,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట

### మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి

తొర్రూరు డిసెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నాడని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి లు అన్నారు.బుధవారం డివిజన్ కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో తహసిల్దార్ శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,తొర్రూరు ఎస్సై ఉపేందర్ లతో కలిసి సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రీడలను నిర్వహిస్తుందన్నారు. క్రీడలతోనే మానసిక ఉల్లాసం ఉత్సాహానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య,శాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ,సీనియర్ క్రీడాకారుడు ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు



లక్ష్మీనారాయణ,ఎస్ జిఎఫ్ఐ తొర్రూరు జోన్ సెక్రెటరీ ప్రవీణ్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ వినయ్, పీఈటీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నడికుడ మండలంలో సీఎం కప్ క్రీడోత్సవాలు

### క్రీడలను ప్రారంభించిన

### మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్ కుమార్

పరకాల రూరల్ డిసెంబర్ 11 మేజర్ న్యూస్: బుధవారం నడికుడ మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడోత్సవాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్ కుమార్ తహసిల్దార్ నాగరాజు హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగామండల ప్రత్యేక అధికారి నవీన్ కుమార్ మాట్లాడుతూ క్రీడల వల్ల మనం ఆరోగ్యంగా ఉంటామని మరియు యువకులు క్రీడలో అత్యుత్తమ ప్రతిభను కనబర్చి జిల్లా రాష్ట్ర స్థాయిలో ఆడాలని సీఎం కప్ గెలుచుకోవాలని అన్నారు. చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమైనవి అని ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు అవకాశాలు ఉంటాయని అన్నారు . మండలం లోని అన్ని గ్రామాల యువకులకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో,రన్నింగ్ మరియు ఇతర క్రీడలు నిర్వహించడం జరిగింది.గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం



చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి చేతన్ కుమార్ రెడ్డి. మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు అబ్జర్వర్ దేవరకొండ ప్రభుదాస్ పిడి ప్రేమానందం పి ఈ టి శివ ప్రతిభ రాణి అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శి ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు. .

# ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిసరాలను శుభ్రపరచాలి




### రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య

పరకాల రూరల్ డిసెంబర్ 11, మేజర్ న్యూస్: నడికుడ మండలం రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి తో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిసర ప్రాంతాలను పరిశీలించారు. గ్రామ పంచాయతీ అధికారిని సంప్రదించి తక్షణమే హాస్పిటల్ పరిసర ప్రాంతాలను శుభ్రపరచాలని ఆదేశాలు జారి చేశారు. ల్యాబ్, ఫార్మసీ, వార్డు రూమ్స్, థియేటర్ పరిశీలించడం జరిగింది. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ హైపర్ టెన్షన్ 7507 మంది, డయాబెటిస్ 3560 మంది వ్యాధిగ్రస్తులకు వైద్య చికిత్స లు అందించడం జరుగుతున్నదని ఇంకా 2 వ దఫాలో స్క్రీనింగ్ చురుగ్గా కొనసాగించాలన్నారు. రాయపర్తి, నడికూడ, కంఠత్మకూరు లలో బుధవారం నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ను పరిశీలించడం జరిగినది. గర్భిణీ స్త్రీలు, పిల్లలకు అందుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం గురించి వైద్యులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి, డాక్టర్ దివ్య, ఎంపీహెచ్ఈఓ రాజ్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మీడియాపై రౌడీయిజం

### మీడియా మిత్రులపై దుర్భాషలాడిన మోహన్ బాబు

### మీడియాకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

### మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు ఎడవల్లి

### సోము మాదిగ



పాలకుర్తి డిసెంబర్ 11 (మేజర్ న్యూస్ సూర్య):సినీ నటుడు నిర్మాత విద్యాసంస్థల అధినేత మాజీ రాజ్యసభ సభ్యులు మోహన్ బాబు మీడియా మిత్రులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా కోశాధికారి భాషిపాక ఎల్లేష్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు ఎడవల్లి సోమ మాదిగ సంయుక్తంగా బుధవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో డిమాండ్ చేశారు. జల్ పల్లిలో మోహన్ బాబు మీడియా పై అరాచకం సృష్టించాడు మంచు మనోజ్ మోహన్ బాబు కుటుంబ సభ్యుల మధ్య జరిగిన ఉద్రిక్త సంఘటనను కవర్ చేయడానికి వెళ్లిన మీడియా మిత్రులపై దాడి చేయడమే కాకుండా దుర్భాషలాడిన మోహన్ బాబు మీడియా మిత్రులకు క్షమాపణ చెప్పాలని అన్నారు. మోహన్ బాబు మీడియా మిత్రుల మైకులు లాక్కొని రౌడీ లాగా దాడి చేయడం సిగ్గుచేటు. జరిగిన సంఘటనను సమాజానికి తెలియజేయాల్సిన బాధ్యత మీడియాపై ఉంది అందులో భాగంగా మంచు కుటుంబంలో జరుగుతున్న తగాదాలను కవర్ చేయడానికి వెళ్లిన ఆంధ్రజ్యోతి, టీవీ9, టీవీ5, మరికొంత మంది విలేకరులపై మోహన్ బాబు దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. ఒక మాజీ రాజ్యసభ సభ్యుడు విద్యాసంస్థల అధినేత సీనియర్ సినీ నటుడు ఎందరికో మార్గదర్శకంగా నిలబడవలసిన మోహన్ బాబు ఇలా విలేకరులపై దాడి చేయడం ఎంత మాత్రం సమంజసం కాదని హితవు పలికారు. మోహన్ బాబు బేషరతుగా మీడియా మిత్రులకు క్షమాపణ చెప్పకపోతే మీడియా మిత్రుల విశ్వరూపం చూడాల్సి వస్తుందని హెచ్చరించిన వారిలో గద్దల వెంకన్న ఉన్నారు.

### గ్రామీణ ప్రాంత క్రీడలను ప్రోత్సహించాలి

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి



తొర్రూరు డిసెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య)గ్రామీణ ప్రాంత క్రీడలను ప్రోత్సహించాలని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు.మండలంలోని హరిపిరాల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడలను పరిశీలించారు. అనంతరం బుధవారం నిర్వహించిన క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందన్నారు.గ్రామీణ ప్రాంతాలలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.క్రీడలతో స్నేహభావం పెంపొందిస్తాయన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని,ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మాజీ వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి,గ్రామ అధ్యక్షుడు తోట అశోక్, కాంగ్రెస్ నాయకులు వెన్నం సోమిరెడ్డి,కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల కిషన్ రెడ్డి, బైరుపాక వెంకన్న, యువజన నాయకులు పరుశురాములు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు వెంకటలక్ష్మి దశదిన ఖర్మకు హాజరైన డాక్టర్ కేడల



వరంగల్ డిసెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య)గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధి లోని వరంగల్ 43 వ డివిజన్ దూపకుంట లో రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ పరపతి సంఘం అధ్యక్షుడు పోలెపాక రాజు మాతృమూర్తి కీర్తిశేషులు వెంకట లక్ష్మి దశ దిన ఖర్మ కార్యక్రమంనకు బుధవారం రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ మిత్రు లతో కలిసి హాజరైన డాక్టర్ కేడల ప్రసాద్ పటేల్.ఈ కార్యక్రమం లో కక్కెర్ల సదానందం, కలువల వెంకన్న, బుల్లెట్ భాస్కర్,సూరత్ భాస్కర్, ఎల్ కుమార్, ఈగ రాజు, ఐతమ్ నగేష్, మార్థ సుభాష్, జువ్వాజి సాగర్, కలకోట్ల సాగర్, మైదం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలను పాటిస్తూ సంఘం అభివృద్ధి సంక్షేమానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి



కాజీపేట డిసెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య)కాజీపేట బాపూజీ నగర్ లోని పోచమ్మ గుడి ఆవరణలో తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం సభ్యుల సమావేశం నిర్వహించడం అయినది. ఈ సంఘం ని స్థాపించి దాదాపుగా పది సంవత్సరాలు అవుతున్నది. ఈ సంఘానికి ప్రతి రెండు సంవత్సరాలు ఒకసారి అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకోవడం జరుగుతున్నది. సంఘం స్థాపించినప్పటి నుండి అధ్యక్షులుగా మరియాల కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా బండి విజయ్ కుమార్ వ్యవహరిస్తూ ఉన్నారు. కాగా, డిసెంబర్ 11వ తేదీన జరిగిన అధ్యక్ష కార్యదర్శుల ఎంపికలో కూడా వీరిని సంఘ సభ్యులందరూ అధ్యక్షులుగా మర్యాద కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా బండి విజయకుమార్, కోశాధికారిగా పప్పుల గోవర్ధన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మరియాల కృష్ణ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి సంక్షేమానికి నా వంతు సహాయ సహకారాలను అందిస్తానని, సంఘ సభ్యులు కూడా సహకరించాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలను పాటిస్తూ సంఘానికి సేవ చేస్తామని, అంతేకాకుండా మాల కులస్తులందరినీ ఏకం చేసి ఎస్సి వర్గీకరణ అమలు కాకుండా తన వంతు ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బండి విజయ్ కుమార్, కోశాధికారి అప్పుల గోవర్ధన్, కొమ్మాలు, తండమల్ల వేణు, సెరిల్ లారెన్స్, మైలారం శంకర్, కాలేశ్వరం వెంకటేష్, బండి రామచందర్, పాడిదెల శేఖర్, కాలమాల మహేందర్, పర్లపెల్లి రాజేష్, బాదం కుమారస్వామి, పట్నం మనోహర్రావు, ఒగ్గుల భద్రయ్య, దార్ల రాజ్ కుమార్, మద్దెల కార్తీక్, మరియాల ప్రవీణ్, బొబ్బిలి రాజేందర్, పరాబరి ఉప్పల్ రావు, బరాబరి కుమారస్వామి, పరుశ బాబురావు, బండారి నర్సింగరావు, పరుశ బలరాం, కేశవులు, పరుశ రాజు, నరేందర్, పోతరాజు రాజేశ్వరరావు, కాలమాల జగన్, బరాబరి శ్రీధర్ పాల్గొన్నారు.

## నిజాయితీ నిలుపుకున్న పంకెర్ల కుమారస్వామి యాదవ్



హనుమకొండ డిసెంబరు 11, మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా లేబర్ కమిషనర్ ఆఫీసు లో లేబర్ కార్డు తీసుకోవడానికి వచ్చిన ఖాజీపేట మండలం డిజిల్ కాల నీ వాస్తవ్య లు ఇప్ప నిర్మల భర్త సమ్మయ్య, లేబర్ ఆఫీస్ మెట్ల ముందు పర్స్ పోగొట్టుకుంది, ఆఫీసు లో పని ఉన్నందున అటువైపు నుండి లోపలికి రాగా పర్స్ పంకెర్ల కుమారస్వామి యాదవ్ భవన నిర్మాణ రంగా ల కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి, హనుమకొండ జిల్లా ఇంఛార్జి కి దొరికింది. దానిని ఏ ఎల్ ఓ, లేబర్ ఆఫీసర్ కు చెప్పగా సిసి కెమెరా ద్వారా ఆమెను పిలిపించి, పోగొట్టుకున్న పర్స్ ను బి ఎం ఆర్ కె ఎస్ నాయకులు, ఏ ఎల్ ఓ ఖాజిపేట బి చానిక్య, సీనియర్ అసిస్టెంట్ దొంతి సంధ్య కలిసి అందులో చూడగా పాన్ కార్డ్, ఏ టి ఏం కార్డ్, ఆదార్, ఓటరు, ముఖ్యమైన,ఇతర ఐడి కార్డు లతో రూ 5000 లు రూపాయలు ఉన్నదాని ని ఇప్పనిర్మలకు అందంచిడం జరిగినది.ఈ సందర్భంగా లేబర్ ఆఫీసర్ చానిక్య మాట్లాడుతూ లేబర్ కార్డు చేయించుకోవడానికి వచ్చిన పోగొట్టుకున్న పర్సన్ తిరిగి ఇప్ప నిర్మలకు నిజాయితీగా ఇవ్వడం మంచి ఆలోచన అని పంకెర్ల కుమారస్వామి యాదవ్ భవన కార్మికులకు గత 25 సంవత్సరాల నుండి అనేక సేవ కార్యక్రమాలు స్వచ్ఛందంగా చెస్తూన్నారని, తెలియ చేసారు, పర్స్ అందించినందుకు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. అట్లాగే పర్స్ తీసుకున్న వ్యక్తి ఇప్ప నిర్మల కూడా పంకెర్ల కుమారస్వామి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మూల వీర నర్సింహులు, బి ఎన్ ఆర్ కె ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు గూడ వీరస్వామి, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులను అభినందించిన అధికారులు







ధర్మసాగర్ డిసెంబర్ 11 (మేజర్ న్యూస్) ప్రతిభవంతులైన విద్యార్థులను స్థానిక అధికారులు అభినందించారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొని విజయం సాధించిన జట్లను బుధవారం ఎంపీడీవో అనిల్ కుమార్ అభినందించారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవంలో భాగంగా నిర్వహించిన క్రీడా పోటీలు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల నుండి కబడ్డీలో 9 టీంలు పాల్గొనగా ధర్మసాగర్ జట్టు విజయం సాధించినట్లు తెలిపారు. కోకో విభాగంలో 8 టీంలు పాల్గొనగా ఎలుకుర్తి విద్యార్థులు విజయం సాధించినట్లు తెలిపారు. వాలీబాల్ క్రీడల్లో 8 టీంలు పాల్గొనగా పెద్ద పెండ్యాల టీం విజయం సాధించినట్లు తెలిపారు. అన్ని విభాగాల్లో విజయం సాధించిన జట్లకు స్థానిక అధికారులు విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలను ( పార్టిసిపేషన్ సర్టిఫికెట్) అందించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ కుమార్ ,ఎంపీ ఓ సయ్యద్ అఫ్జల్, కళాశాల ప్రిన్సిపల్ ఆసనాల శ్రీనివాస్, మండల విద్యాశాఖ అభివృద్ధి అధికారి రామ్ దన్,ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంబంధిత పాఠశాల పీడీలు మైసయ్య, ప్రసన్న విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలను పాటిస్తూ సంఘం అభివృద్ధి సంక్షేమానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి



కాజీపేట డిసెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య)కాజీపేట బాపూజీ నగర్ లోని పోచమ్మ గుడి ఆవరణలో తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం సభ్యుల సమావేశం నిర్వహించడం అయినది. ఈ సంఘం ని స్థాపించి దాదాపుగా 17 సంవత్సరాలు అవుతున్నది. సంఘం స్థాపించినప్పుడు నీరటి సుదర్శన్ అధ్యక్షతన మొదలైంది, ప్రధాన కార్యదర్శి కొండ్ర శంకర్ ఈ సంఘాన్ని నడిపించేవారు. అప్పటి అధ్యక్షుడు నీరటి సుదర్శన్ మరణించాక ఈ సంఘానికి ప్రతి రెండు సంవత్సరాలు ఒకసారి అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకోవడం జరుగుతున్నది. అప్పటి అధ్యక్షులు నీరటి సుదర్శన్ మరణానంతరం నుండి అధ్యక్షులుగా మరియాల కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా బండి విజయ్ కుమార్ వ్యవహరిస్తూ ఉన్నారు. కాగా, డిసెంబర్ 11వ తేదీన జరిగిన అధ్యక్ష కార్యదర్శుల ఎంపికలో కూడా వీరిని సంఘ సభ్యులందరూ అధ్యక్షులుగా మర్యాద కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా బండి విజయకుమార్, కోశాధికారిగా పప్పుల గోవర్ధన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మరియాల కృష్ణ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి సంక్షేమానికి నా వంతు సహాయ సహకారాలను అందిస్తానని, సంఘ సభ్యులు కూడా సహకరించాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలను పాటిస్తూ సంఘానికి సేవ చేస్తామని, అంతేకాకుండా మాల కులస్తులందరినీ ఏకం చేసి ఎస్సి వర్గీకరణ అమలు కాకుండా తన వంతు ప్రయత్నం చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బండి విజయ్ కుమార్, కోశాధికారి అప్పుల గోవర్ధన్, కొమ్మాలు, తండమల్ల వేణు, సెరిల్ లారెన్స్, మైలారం శంకర్, కాలేశ్వరం వెంకటేష్, బండి రామచందర్, పాడిదెల శేఖర్, కాలమాల మహేందర్, పర్లపెల్లి రాజేష్, బాదం కుమారస్వామి, పట్నం మనోహర్రావు, ఒగ్గుల భద్రయ్య, దార్ల రాజ్ కుమార్, మద్దెల కార్తీక్, మరియాల ప్రవీణ్, బొబ్బిలి రాజేందర్, పరాబరి ఉప్పల్ రావు, బరాబరి కుమారస్వామి, పరుశ బాబురావు, బండారి నర్సింగరావు, పరుశ బలరాం, కేశవులు, పరుశ రాజు, నరేందర్, పోతరాజు రాజేశ్వరరావు, కాలమాల జగన్, బరాబరి శ్రీధర్ పాల్గొన్నారు.

# ఇస్తే కొసలు, లేదంటే మొదలు

### విద్యుత్ అధికారుల దాష్టీకం
### లైన్లకు తగులుతున్నాయంటూ
### ఎకరం జామాయిల్ తోట నరికివేత
### రెండు లక్షల పైగా పంట నష్టం
### రైతు సాంబశివరావు ఆవేదన



కురవి డిసెంబర్ 11, మేజర్ న్యూస్ (సూర్య):పైకం ఇస్తే కొసలు, లేదంటే మొదలు అన్న చందంగా విద్యుత్ అధికారులతీరు మారిందని రైతు సాంబశివరావు ఆరోపించారు. ఆరుగాలం తాను శ్రమించి పెంచిన జమాయిల్ పంట విద్యుత్ అధికారుల దాష్టీకానికి బలైందని రైతు సాంబశివరావు తెలిపారు. వివరాల్లోకి వెళితే కురవి మండల కేంద్రంలో స్థానిక గ్రామ రైతు నూతక్కి సాంబశివరావు తనకు ఉండబడిన సర్వే నెంబర్ 345, 346, 347 లలో గల జామాయిల్ తోటను 8 ఎకరాల్లో విస్తీర్ణం లో పంట సాగు చేసుకున్నారు. విద్యుత్ అధికారులు హెవీ లైన్ తీగలకు అడ్డు వస్తున్నాయని, రైతుకు అధికారికంగా సమాచారం ఇవ్వకుండా,ఫోన్ లో సంప్రదించి రైతు అందుబాటులో లేని సమయంలో విద్యుత్ అధికారులు తమ సిబ్బందితో ఇష్టానుసారంగా చెట్లను నరికివేశారని రైతు సాంబశివరావు తెలిపారు.గతం మాదిరిగానే కరెంటు తీగలు అడ్డు ఉన్న చెట్లను మాత్రమే కొట్టేవారని తెలిపారు.ఎప్పటి మాదిరిగానే లైనుకు అడ్డున్న చెట్లను మాత్రమే కొడుతారని అనుకున్నానని,కాని విద్యుత్ అధికారులు కరెంటు తీగల కింద లేకున్నా చెట్లను కూడా ధ్వంసం చేశారని రైతు వాపోయారు.సుమారు రెండు లక్షల రూపాయలు పైగా పంట నష్టం వాటిల్లిందని తీగలకు అడ్డు లేని చెట్లను కూడా ఇష్టం వచ్చినట్టుగా ఎకరం పైన చెట్లను నరికి వేశారని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు వెంటనే స్పందించాలని వారు తెలి.చెట్లను నరికి పంట నష్టం చేసినందుకు నష్టపరిహారం చెల్లించాలని విద్యుత్ అధికారులను డిమాండ్ చేశారు.

# శిక్షణ తరగతులలో కార్మికులు పాల్గొనాలి

### వరంగల్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేందర్

వరంగల్ ప్రతినిధి డిసెంబర్11 మేజర్ న్యూస్(సూర్య)భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలన్న అదేశాల మేరకు జరుగుతున్న కార్మిక శిక్షణ తరగతుల్లో వరంగల్ జిల్లా కార్మికులు అధిక సంఖ్య లో పాల్గొనాలని బిఎన్అర్ కేఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేందర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ స్టేషన్ ఘనుపూర్లో ఈనెల 14,15 తారీకున జరిగే రెండు రోజుల శిక్షణ తరగతులను కార్మికులు వినియోగించుకోవాలని కోరారు. కార్మికులు తమ లక్ష్యాలతో కూడిన పూర్తి అవగాహన,కార్మిక హక్కులను తెలుసుకునే అవకాశాన్ని కార్మికులు వినియోగించుకోవాలని జిల్లా బిఎన్అర్కేఎస్ కార్మికులకు చిలువేరు రాజేందర్ విజ్ఞాప్తి చేశారు.



## గ్రామం నుంచిప్రపంచానికి విజేతలను అందించడమే సీఎం కప్ లక్ష్యం-తహసిల్దార్ కే రాజు

### సిఎం కప్ క్రీడలను ప్రారంభించినఎమ్మార్వో ఎంపీడీవో
### క్రీడా ప్రాంగణంలో వాలంటీర్లు లేక ఇబ్బందులు ఎదుర్కొన్న విద్యార్థులు






నెల్లికుదురు డిసెంబర్ 12 మేజర్ న్యూస్(సూర్య) మారుమూల గ్రామాల నుండిప్రపంచానికి విజేతలను అందించడమే లక్ష్యంగాసీఎంకప్ సహకరిస్తుందని తహసిల్దార్ కొడిచింతల రాజు ఎంపీడీవో బాలరాజు అన్నారు.బుధవారం మండల కేంద్రంలోనిప్రభుత్వఉన్నతపాఠశాల ఆవరణంలోని క్రీడా ప్రాంగణంలోసీఎం కప్ క్రీడలనుతహసిల్దార్ రాజు,ఎంపీడీవో బాలరాజు,ఎస్సై రమేష్ బాబు,ఎంపీ ఓ పద్మ,మండల విద్యాశాఖ అధికారి రాందాస్ తో కలిసి ప్రారంభించారు.క్రీడలు పూర్తయిన వెంటనే ప్రాంగణంలో నీరు కొట్టడానికి,క్రీడా లైన్లు సరిదిద్దడానికి వాలంటీర్లు లేక,విద్యార్థులనుచూసుకోవడానికి లైన్ యంపర్లు లేక ఇబ్బంది పడ్డామనివిద్యార్థులు తెలిపారు.కాగ వారు మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసంతోపాటుశారీరక దృఢత్వం పెరుగుతుందనిఅన్నారు.మారుమూల గ్రామాల తండాల నుండి ప్రతిభ ఉన్న విద్యార్థులు దేశీయ అంతర్జాతీయ క్రీడలలో స్థానం దక్కకవెనుకడుగునే ఉండిపోతున్నారని,సీఎం కప్ క్రీడలతోప్రతిభగల విద్యార్థులందరూగుర్తింపు పొందుతారని అన్నారు.ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ జెల్ల వెంకటేష్,గుగులోతుబాలాజీ నాయక్,పంచాయతీ కార్యదర్శులువేద రాజేష్,గణేష్,మురళి,పిడి ఐలయ్య,ప్రవీణ్,పీఈటీలు కొమురయ్య,ఇమామ్ పాష,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



దేవరుప్పుల డిసెంబర్ 11 (మేజర్ న్యూస్ సూర్య):పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇంచార్జ్ జాన్సీ రెడ్డి ల ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన తోటకూరి నర్సయ్య కుమార్తె వివాహా వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పులిగిళ్ల వెంకన్న యాదవ్ పార్టీ నాయకులు తోటకూరి పాండుకృష్ణ పాలకుర్తి మండల బీసీ సెల్ అధ్యక్షులు బైకాని ఐలేష్ తోటకూరి వెంకన్న పులిగిళ్ల ఎల్లయ్య పత్రిపాటి ఆంజనేయులు తోటకూరి ఐలయ్య చెన్నబోయిన విజయకుమార్ లోడంగి అశోక్ యాదవ్ కారుపోతుల విజయ్ తోటకూరి సంతోష్ కాసాని లింగస్వామి తదితరులున్నారు.

# నూతన క్లాత్ షోరూం ను ప్రారంభించిన పరకాల ఏసీపీ సతీష్ బాబు



పరకాల రూరల్ డిసెంబర్ 11 మేజర్ న్యూస్: పరకాల పట్టణ కేంద్రంలో బాంబే క్లాత్ షో రూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల ఏసీపీ చిర్ర సతీష్ బాబు, హాజరై క్లాత్ షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లాత్ స్టోర్ యజమాని మాట్లాడుతూ పరకాల ప్రజలకు సరసమైన ధరలకు కాటన్ షార్టింగ్ క్లాత్ లు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల సీఐ క్రాంతికుమార్,పరకాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్,ఒంటెరు శ్రవణ్, శ్యామ్ ప్రసాద్,నగేష్,దుప్పటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరకాల ఏసిపికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



పరకాల రూరల్ డిసెంబర్ 11 మేజర్ న్యూస్:పరకాల ఏసిపి గా నూతనంగా నియమితులై,బాధ్యతలు స్వీకరించిన చిర్ర సతీష్ బాబుని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్ పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఒంటేరు శ్రవణ్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం శివకుమార్, సీనియర్ నాయకులు కొలుగూరి రాజేశ్వర్ రావు,చందుపట్ల రాఘవ రెడ్డి,బొచ్చు శ్రీధర్,ఏకు బొబ్బిలి,దుప్పటి రాజేష్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్ల శ్రీరాములు



దేవరుప్పుల డిసెంబర్ 11 (మేజర్ న్యూస్ సూర్య):పాలకుర్తి పంచగుళ్ల దేవస్థానంలో నల్ల సతీష్ – సునీత వివాహ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ దేవరుప్పుల మండల అధ్యక్షులు నల్ల శ్రీరాములు కొడకండ్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నల్ల సత్యనారాయణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు దావేర అనిల్ కుమార్ రామచంద్రునాయక్ బోనగిరి యాకస్వామి రెడ్డిరాజుల రమేష్ ఎస్టీ సెల్ యూత్ అధ్యక్షులు గుగులోతు నరేందర్ నాయక్ పారుపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఎన్నికల హామీ అయిన అంబేద్కర్ అభయ హస్తం అమలు చేయాలి



ధర్మసాగర్ డిసెంబర్ 11 (మేజర్ న్యూస్) రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ అయిన అంబేద్కర్ అభయహస్తం తక్షణమే అమలు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ అనుబంధ డి హెచ్ పి ఎస్ దళిత కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో దళితులకు ఇచ్చిన హామీ ప్రకారం దళిత బంధు కింద గతంలో టిఆర్ఎస్ 10 లక్షల రూపాయలు ఇస్తే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే 12 లక్షల ఇస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని ప్రభుత్వ నిలబెట్టుకునే దిశలో పని చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా జాతీయ మహాసభల కరపత్రాన్ని సిపిఐ నేతలు ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో దళితులకు పెద్దపీట వేసి అధిక శాతం ఇల్లు నిరుపేదలైన దళితులకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. దళితులు ఆర్థిక, రాజకీయ ,సామాజిక హక్కుల పరిరక్షణ ,సామాజిక న్యాయం, కుల వివక్షత ఎస్సి సబ్ ప్లాన్ దేశవ్యాప్తంగా అమలు చేయాలని కోరుకోరారు. నేడు కేంద్రంలోని ప్రభుత్వం కులాలను ప్రోత్సహిస్తూ రిజర్వేషన్లకు తూట్లు పొడిచే విధంగా ఉందని, రాజ్యాంగాన్ని కాపాడడానికై రాజ్యాంగేతర శక్తులను ఎదిరిస్తూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. పార్టీ నిర్మాణాన్ని ప్రతిష్ట పెంచుకోవడానికి 2025 జనవరి 5 ,6 ,7, వ తేదీల్లో మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్ ఖైరతాబాద్ హైదరాబాదులో భారత దళిత హక్కుల ఉద్యమం రెండవ జాతీయ మహాసభలు జరగనున్నాయని వారు తెలిపారు. ఈ మహాసభలకు దేశవ్యాప్తంగా దాదాపు 1000 మంది ప్రతినిధులు హాజరవుతారని ఈ సభలను విజయవంతం చేసేందుకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బట్టు మల్లయ్య గ్రామ కార్యదర్శి చిలుక బాబు, ప్రభాకర్ ,దేవయ్య, హసన్పర్తి మండల ఉపాధ్యక్షులు కమలాకర్ జేమ్స్, సారయ్య, సంజీవ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీతోనే జక్కలొద్ది గుడిసె వాసులు



**ముందునుంచి కష్ట పడ్డ నాయకుడు సాగర్ కావాలి**

**సాగర్ నాయకత్వంలో గుడిసె వాసులందరు పని చేస్తారు**

**పార్టీ నాయకత్వం జక్కలొద్ది గుడిసె వాసుల పై దృష్టి పెట్టాలి**

**జక్కలొద్ది గుడిసె వాసులు**

వరంగల్ ప్రతినిధి డిసెంబర్11 మేజర్ న్యూస్(సూర్య)వరంగల్ జిల్లా ఖిలవరంగల్ మండలం లోని జక్కలొద్ది ప్రాంత శివారులో గల ప్రభుత్వ భూమిలో గత నాలుగు సంవత్సరాల క్రితం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వేలాదిగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న క్రమంలో గుడిసె కోసం వచ్చిన రామ సందీప్,గజ్జ చందు అను ఇద్దరు వ్యక్తులు అసెంబ్లీ ఎలక్షన్ టైమ్ లో %దీ=ూ% పార్టీ వాళ్లతో చేతులు కలిపి గుడిసెల్లో కనీస వసతులు ఏర్పాటు చేస్తమని గుడిసెవాసులను నమ్మించి,గుడిసె వాసులతో సిపిఎం నాయకుల మీద అక్రమ కేసులు పెట్టించారని గుర్తు చేశారు.నిర్ధాక్షంగా నిందలు వేసి సిపిఎం నాయకులను గుడిసెల్లోకి రాకుండా చేసారు.అసెంబ్లీ ఎలక్షన్ లో బిఆర్ఎస్ పరాజయం కాగానే ఇదే రామ సందీప్,గజ్జ చందు లు సిపిఐ పార్టీ లో చేరారు.అందులో వీరి ఆటలు సాగకపోయేసరికి వెంటనే పార్లమెంట్ ఎలక్షన్ టైమ్ లో కాంగ్రెస్ పార్టీ చెంతన చేరారు. ఇప్పుడు మేము కాంగ్రెస్ పార్టీ నాయకులం అంటు గుడిసెల్లో అక్రమాలకు పాల్పడుతున్నారని గుడుసే వాసులు తెలిపారు.50 చ :గజాల జాగను లక్ష రూపాయల చొప్పున అమ్ముకొని పబ్బం గడుపుతున్నారని అన్నారు. అభివృద్ధి పేరిట జనాల వద్దా వసూళ్లు చేస్తు ప్రశ్నించిన వారిని వారి అనుచరుల తో అరాచకాలు సృష్టిస్తున్నారు.ఈ ఆగడాలకు తట్టుకోలేక గుడిసెలు వెయంచిన సిపిఎం పార్టీ చెంతకు చేరినట్లు గుడిసెవాసులు పత్రిక ముఖంగా తెలిపారు.కావున కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నమని తెలుపుతున్న వారిని పార్టీ లో నుండి తొలిగించ గలరని,ఇలా బద్నామ్ చేస్తున్న వారిని మంత్రి కొండా సురేఖ, ఎం,ఎల్,ఏ. కేఅర్ నాగరాజు లను కోరారు.ఈ మార్పులో ఎవరి ప్రమేయం లేదని తెలిపారు. అధికార కాంగ్రెస్ పార్టీ కీ గుడిసెవాసులకు ఎలాంటి వ్యతిరేకం కాదని తెలిపారు. అధికార కాంగ్రెస్ పార్టీ త్వరగా గుడిసెల్లో కనీస వసతులు ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు.అలాగే సిపిఎం పార్టీ నాయకత్వం లోనే మాలోతు సాగర్ తో ఇక నుండి గుడిసెలు కొనసాగుతరని తెలిపారు.రామ సందీప్,గజ్జ చందు వారి అనుచరులతో గుడిసెవాసులకు ప్రాణ హాని ఉందని గుడిసెలో ఒక్క సమస్య ఎవరికైన జరిగిన సందీప్ చందు లు పూర్తి బాధ్యత వహించాలని మహిళలు గుడిసెవాసులు కోరారు.

# మున్సిపాలిటీలో విలీనమయ్యే గ్రామాలు ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానం చేయడం హర్షణీయం

### మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి

### ప్రజల మున్సిపాలిటీ ఆకాంక్ష నెరవేర్చిన సీఎం, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్ కు కృతజ్ఞతలు తెలిపిన మార్కెట్ చైర్మన్



కేసముద్రం,డిసెంబర్ 11, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపాలిటీ లో విలీనం అయ్యేందుకు కేసముద్రం స్టేషన్, కేసముద్రం విలేజ్, అమీనాపురం,ధన్నసరి, సబ్ స్టేషన్ తండ గ్రామాల ప్రజలు ప్రభుత్వం నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభలలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం హర్షనీయం అని కేసముద్రం వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. కేసంద్ర మున్సిపాలిటీ ఏర్పాటుకు విలీన గ్రామాలలోని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సానుకూలంగా స్పందించిన నేపథ్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి బుధవారం వ్యవసాయ మార్కెట్లో ఐదు గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు,కార్యదర్శులు, నాయకులతో మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ... కేసముద్రమును మున్సిపాలిటీగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కేసముద్రం మండలంలో ఇప్పటికే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసిందని, కేసముద్రం మున్సిపాలిటీగా ఏర్పడితే పాలిటెక్నిక్ కళాశాల,రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్, కేసముద్రం విలేజ్, ఉప్పరపల్లి లలో సబ్ స్టేషన్ల ఏర్పాటు,బైపాస్ రోడ్డు వెడల్పు చేయడంతో పాటు ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుందని, అభివృద్ధి కొరకు ప్రభుత్వం సుమారు 80 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయనుందని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తెలిపారు.మున్సిపాలిటీ ఏర్పాటుకు కృషిచేసి ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్, సీఎం,ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి విలీన గ్రామాల ప్రజలందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పేర్కొన్నారు.మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం కేసముద్రమును మున్సిపాలిటీ చేస్తానని చేయలేదని, మున్సిపాలిటీని ఏర్పాటుచేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు, నాయకుల పక్షాన వారు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న పలు సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని, త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ పీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, సింగిల్ విండో మాజీ చైర్మన్ బండారు వెంకన్న, సీనియర్ నాయకులు బండారు దయాకర్,టౌన్ అధ్యక్షులు రావుల మురళి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిదురాల వసంత రావు, ఓలం రమేష్, మహమ్మద్ ఆయూబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, సీనియర్ నాయకులు పోలేపాక నాగరాజు, బానోత్ చిన్న వెంకన్న,సామల నర్సయ్య,వేముల శ్రీనివాస్ రెడ్డి, కల్లెం శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేష్,సామ సుధాకర్ రెడ్డి,పోలేపల్లి వెంకటరెడ్డి,కునుకుల రాంబాబు,బీల్యా నాయక్,అజ్మీర రమేష్, మహేష్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం





కొత్తగూడ, డిసెంబర్ 11 (మేజర్ న్యూస్ (సూర్య )కొత్త గూడ మండలంలోని ఎదుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రోజున స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నా రు,పాఠశాల కాలనిర్ణయ పట్టిక ప్రకారం విద్యార్థులుఉపాధ్యాయులుగా స్వయం పరిపాలన దినోత్సవం లో ఉపాధ్యా యులుగా విద్యను అందించారు, ప్రధానోపా ధ్యాయులుగా సింధూజ, సబ్జెక్టు ఉపాధ్యాయులుగా రితిక, వర్షిత,రేష్మ, జలం ధర్,భాను, చరణ్ చంద్ర, బిందులు పాఠాలు బోధిం చి అనుభవం గడించారు. ఈ పరిపాలన దినోత్సవంలోప్రధానోపాధ్యాయులుగుమ్మడిలక్ష్మీనారాయణ, సీనియర్ ఉపాధ్యాయులు ఎండీ మస్తాన్, అంజయ్య, వెంకటేశ్వర్లు, సుజాత, వేణు, కృష్ణ మోహన్, ఎలెంద్ర, రామస్వామి పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్ పర్సన్



పరకాల రూరల్ డిసెంబర్ 11 మేజర్ న్యూస్:పట్టణ వాస్తవ్యులు కందుకూరి విద్యాసాగర్-ఉమా కుమారుడు అజిత్-శివాని వివాహ మహొత్సవం పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామ శివారులోని లలిత కన్వెన్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరగగా వివాహ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అనిత రామకృష్ణ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంటమున్సిపల్ కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, ఏకు రాజు, మార్క ఉమ రఘుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు. .

### ఏసిపి సతీష్ బాబుకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు బొమ్మకంటి చంద్రమౌళి బొచ్చు జెమిని



పరకాల రూరల్ డిసెంబర్ 11 మేజర్ న్యూస్: పరకాల అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన చిర్ర సతీష్ బాబును పరకాల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రెండో వార్డు ఇన్చార్జి బొచ్చు జెమినీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు. వారికి ఏసీపీ సతీష్ బాబు కృతజ్ఞతలు తెలియజేశారు. అందరి సహాయ సహకారాలతో పరకాల డివిజన్ నిర్ణయం డివిజన్ గా తీర్చిదిద్దేందుకు అందరి కృషి కావాలి అని అన్నారు.

### నూతన వధూవరులకు ఆశీర్వాదము మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



దేవరుప్పుల డిసెంబర్ 11 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన ఎర్రంరెడ్డి సంజీవ రెడ్డి మనుమరాలు కుందూరు రవీందర్ రెడ్డి కుమారుడి వివాహం బుధవారం హైదరాబాద్ మేడిపల్లి ఎమ్.కే.బీ.ఆర్ కన్వేషన్ లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం సీనియర్ నాయకులు ఆలకుంట్ల యాదగిరి చింత రవి రత్నాకర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి మహేష్ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధిని ఓర్వలేక అక్కసు వెళ్లగక్కుతున్న బిఆర్ఎస్




**ట్రోల్ చేసిన వ్యక్తులకు తగిన బుద్ధి చెప్పితీరుతాం**

**కురవి పోలిస్ స్టేషన్ లో పిర్యాదు**

**మండల ప్రధాన కార్యదర్శి అవిరె మోహన్ రావు**


కురవి డిసెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య):అనతి కాలంలోనే ఎమ్మెల్యే రామ చంద్రు నాయక్ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక కొంత మంది బిఆర్ ఎస్ నాయకులు సోషల్ మీడియా లో ట్రోల్ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అవిరె మోహన్ రావు అన్నారు. మంగళవారం జరిగిన శీతాకాల అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడిన డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మాటతీరును కొంతమంది బి ఆర్ఎస్ నాయకులు వక్రీకరించి దానిని వాళ్లకు అనుగుణంగా మార్పింగ్ చేసి యూట్యూబ్లో మరియు ఇతర సోషల్ మీడియాలలో ప్రచారం చేస్తున్నారని అవిరెమోహన్ రావు అన్నారు .ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ కురవి పోలిస్ స్టేషన్ లో పిర్యాదు చేశామని తెలిపారు. రామచంద్రనాయక్ విద్యావేత్త వారి మాట్లాడిన తీరును వక్రీకరించడం చాలా చిగ్గుచేటని, కావాలని కొంతమంది బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా వేదికగా ఎమ్మెల్యే పై బురద చల్లాలని చూస్తున్నారని వారికి కాంగ్రెస్ సోషల్ మీడియా తగిన బుద్ది చెబుతుందని హెచ్చరించారు.కార్యక్రమంలో కురవి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్, కురవి ఆలయ ధర్మకర్త చిన్నం గణేష్, కురవి మండల యూత్ ఉపాధ్యక్షులు కొర్ని అనిల్ ,కురవి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బాదెవీరభద్రం, నల్లెల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి మల్లయ్య, రేకుల తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోతు లాల నాయక్ , కాంగ్రెస్ నాయకులు కొమర భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గిరిజన డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన సొసైటీ చైర్మన్



కురవి డిసెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ గిరిజన డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ను గుండ్రాతి మడుగు సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకట్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు భరద్వాజ్ రెడ్డి బుధవారం వారం హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి సహకరించాలని, గిరిజన తండాల సమస్యలను వారికి వివరిస్తూ పరిష్కారానికి కృషి చేయాలని వారిని కోరినట్లు తెలిపారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ల పంపిణీ



కురవి (సీరోల్ )డిసెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య సీరోలు మండలం కొత్తూరు(సి) గ్రామంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ లను మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్ లబ్దిదారులకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మలిశెట్టి వేణు, బుడిగె లక్ష్మయ్య, బోడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.